స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 270 * హైదరాబాదు 15—10—1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

ప్రసిడెంట్ నాసర్ ఆసియా దేశాల పర్యటన

1964 తొలి భాగంలో సంభవం

కైరో, అక్టోబరు 14

ప్రసిడెంట్ నాసర్ సిలోన్ తదితర ఆసియా దేశాల వచ్చే సంవత్సరము దర్శిస్తారు.

సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే ప్రసిడెంట్ నాసర్ ను తమ దేశాన్ని సందర్శించవలసినదిగా ఆహ్వానించింది. శ్రీ నాసర్ సిలోన్ ప్రయాణ తేదీ ఇంకా నిర్ణయము కాలేదు. కాని వచ్చే సంవత్సరం సిలోన్ తోపాటు మరికొన్ని ఆసియా దేశాల గూడా వీరు పర్యటిస్తారు.

లేత హృదయాలలో జాతి విద్వేష బీజాలు

జోహాన్స్‌బర్గ్, అక్టోబరు 14

పోర్టు ఎలిజబత్‌లోని శ్వేతజాతీయుల పాఠశాల ప్రిన్సిపాల్ తన పాఠశాలలోని 290 మంది విద్యార్థులను అన్ని జాతులవారికి ఉద్దేశించిన బస్సులలో ఎక్కగూడదని తాకీదు చేశాడు.

ఈ ఉత్తర్వును ఉల్లంఘించిన విద్యార్థుల శిక్షిస్తున్నాడు. ఈ ప్రిన్సిపాల్ బస్‌స్టాప్ వద్ద నిలబడి అన్ని జాతుల బస్సులందు వచ్చిన శ్వేత విద్యార్థులను బెత్తంతో కొట్టుచుంటాడు.

వ్యవసాయరంగములో ప్రగతిశూన్యం

పంచాయత్‌రాజ్ ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి

కాన్పూర్ విమాన నిర్మాణ కర్మాగారంలో గ్లయిడర్ విమానాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 14

కాన్పూరులోని విమాన నిర్మాణ కర్మాగారంలో 1962లో గ్లయిడరు విమానాల ఉత్పత్తి కార్యక్రమము ప్రారంభించారు. ఈ కొద్ది కాలంలోనే 30 "రోహిణి" గ్లయిడరు విమానాలు తయారు చెయ్యడం పూర్తి అయ్యింది. ఇక్కడనుంచి తయారైన మొట్ట మొదటిరోహిణి గ్లయిడరువిమానం ఈ సంవత్సరం మే మాసం వియన్నాండల విహారానికై విడుదల అయ్యింది.

మనదేశంలోని యువతీయువకులకు విమానయానంపట్ల ఆసక్తి, అభిలాష పెంపొందింప చేసేందుకుగాను కొన్ని సంవత్సరాలక్రిందట భారత ప్రభుత్వం జాతీయ విద్యార్థి సైనిక దళంతాలూకువిమానదళసభ్యులసంఖ్య పెంచాలని నిర్ణయించింది. తృతీయ ప్రణాళికా కాలంలో ఇటువంటివి 50 దళాలు ఏర్పాటుచేయ్యాలని లక్ష్యముగా పెట్టుకొన్నారు. ఇప్పటికి 35 దళాలు ఏర్పడ్డాయి.

నానాటికి పెరుగుతున్న గ్లయిడరు విమానాల అవసరం తీర్చేందుకుగాను కాన్పూరు విమాన నిర్మాణ కర్మాగారం గ్లయిడరు విమానాల తయారీ కార్యక్రమం ఒకటి ప్రారంభించింది.

ప్రారంభంలో పౌర విమాన యాన వ్యవహారాల డైరెక్టరు-జనరల్ కార్యాలయం తాలూకు సాంకేతికశాఖ ద్వారా రూపొందిచిన "రోహిణి" అనే రెండు సీట్ల గ్లయిడరు విమానం సమూనాను ఇందునిమిత్తం ఎన్నికచేసి ఉత్పత్తి ప్రారంభించారు.

ఈ కేంద్రం రూపొందించిన ఒకే సీటుగల గ్లయిడరు విమానం తయారీ కొరకు ఇటీవల ఆర్డర్లు ఇచ్చారు. వీటి తయారీ 1964 జనవరినుంచి ప్రారంభం కాగలదని ఆశిస్తున్నారు.

కోతుల ఎగుమతి నిషేధించాలని పశు సంక్షేమమండలి సిఫార్సు

న్యూఢిల్లీ, అక్టోబరు 14

కోతులను విదేశాలకు ఎగుమతి చెయ్యడము నిషేధించాలని నిన్న ఇక్కడ సమావేశమైన పశు సంక్షేమ వ్యవహారాల మండలి సిఫార్సుచేసింది. కోతులను పేటాకి పట్టుకోవడంలోనూ వాటిని ఒకచోట నుంచి మరోచోటికు తరలించి ఎగుమతి చెయ్యడములోనూ, అటుతర్వాత విదేశాలలో వాటిపై జరుగుతున్న ప్రయోగాలలోనూ ప్రదర్శింపబడుతున్న హింసాత్మకమైన పద్ధతులకు స్వస్తిచెప్పే దృష్ట్యా ఈమండలి ఇలా సిఫార్సు చెయ్యడం జరిగింది.

ఆహారంగా ఉపయోగించుకొనే నిమిత్తం విదేశాలకు కప్పలనుఎగుమతి చెయ్యడంలో కూడా అవలంబింపబడుతున్న ఇదేవిధమైన హింసాత్మక పద్ధతులను గురించి కూడా ఈ మండలి పరిశీలించింది. ఈ విషయమై పూర్తి వివరాలతో కూడిన నివేదిక అందచేసే నిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఈ సమావేశానికి పశు సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ అధ్యక్షత వహించారు.

కస్తూర్బా జాతీయ స్మారక ట్రస్టు

హైదరాబాద్, అక్టోబరు 14

కస్తూరిబా జాతీయ స్మారక ట్రస్టు హైదరాబాద్ శాఖ ప్రతినిధి శ్రీమతి జ్ఞానకుమారి హెడా ఈ శాఖ నిర్వహణ బాధ్యతను రేపు సాయంత్రం 5 గంటలకు శ్రీమతి దమయంతీదేవికి అర్పించగలదు.

నవయుగ సంఘంపై స్టార్‌క్లబ్ విజయం

జూనియర్ కబడ్డీ మ్యాచ్‌లు

హైదరాబాదు, అక్టోబరు 14

ఇక్కడ జరుగుతున్న జూనియరు కబడ్డీ మ్యాచ్‌లలో నేడు స్టార్ క్లబ్ 30 పైంట్లతో కాచీగూడా నవయుగ సంఘంపై విజయం సాధించినది.

రెండు మ్యాచ్‌లలో ఆర్. ఎన్. విఠల్ నగరు బి) 19-10 పైంట్లతో ఆర్.టి.ఆర్.సి. పై విజయం సాధించినది.

రేపు మంగళవారం సాయంత్రం 5-45 గంటలకు శాంతి క్లబ్. ఆర్.టి ఆర్. సి. మధ్య, 6-30 గంటలకు విఠల్ నగరు, స్టారు మధ్య మ్యాచ్ జరుగుతుంది.

పాండిచేరి లెఫ్టినెంటు గవర్నరు

పాండిచేరి, అక్టోబరు 14

పాండిచేరి లెఫ్టినెంటు గవర్నరుగా ఎస్.ఎల్. సీలమ్ నేడు అధికారాన్ని స్వీకరించారు, పాండిచేరి న్యాయ వ్యవస్థ ప్రధానాధికారి ఎస్.శివవీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పాండిచేరి శాసన సభ్యులు హాజరయినారు.

బహిరంగ స్థలాలలో బాణాసంచాకాల్పులపై నిషేధం

హైదరాబాద్, అక్టో 14

దీపావళి పండుగ సందర్భంగా రహదారులలోనూ, బహిరంగ స్థలాలలోను టపాకాయలు మొదలయిన బాణాసంచా సామగ్రిని కాల్పుట, వేల్పుట నిషేధించబడినది.

ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిమీద చట్టప్రకారం తగిన చర్య తీసుకోబడుతుందని సిటీ పోలీసు కమీషనరు హెచ్చరిస్తున్నారు.

పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లకు అధికారుల హామీ

హైదరాబాద్, అక్టో 14

మెదక్ జిల్లా గుత్తెదార్ల ప్రతినిధి వర్గము శ్రీ కె. నర్సింగురావు, శ్రీ ఎ. బాల్ రెడ్డి, శ్రీ శ్రీ రాములు మరియు కె. మానిక్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి), ముఖ్యమంత్రిని, మరియు ఉన్నతాధికారులను నేడు కలుసుకొని తమ ఇబ్బందులను తెల్పారు.

చీఫ్ ఇంజనీరు జనరల్ పంచాయతి సమితి ప్రెసిడెంట్లకు, ఇవ్వవలసినపనుల గూర్చి వివరముగా తెల్పుతూ, గుత్తెదార్ల కష్టములను నివారించుటకు హామీ యిచ్చినందుకు ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెల్పారు.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాల్లో సైనికుల పిల్లలకు ప్రత్యేక ప్రాముఖ్యం

న్యూఢిల్లీ, అక్టో 14

దేశంలో వేర్వేరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఉద్యోగాలలో యేర్పడిన ఖాళీలను పూర్తిచేయటంలో సైనికుల పిల్లలకు ప్రాముఖ్యమివ్వాలని నిశ్చయించాయి. సైనికుల కుటుంబాలకు తగినవసతి సౌకర్యాన్ని కలిగించుటలో అవి అన్నివిధాలా సహాయం చేయగలవు.

ఆంధ్రప్రదేశ్‌లో గాకుండా యితర రాష్ట్రాలలో పనిచేస్తున్న జూనియర్ కమిషన్ ఆఫీసర్లకుచెందిన కుటుంబాలకూ, ఇతర హోదాలవారి కుటుంబాలకూ, నీఫా లడఖు యుద్ధకార్యక్షేత్రంలో మరణించిన జూనియర్ కమిషన్ ఆఫీసర్ల కుటుంబాలకూ ఇతర హోదా వారి కుటుంబాలకూ, అంగవైకల్యం పొందుతున్న సివిలియన్ ఉద్యోగులకు చెందిన కుటుంబాలకు మోస్తరుగానే ఉచితముగా వైద్యచికిత్స యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనిశ్చయించింది.

తమ యిళ్ళను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా వాటిని తాము పుడటానికి వదిలేయాలనిగానీ లేదా అదే యిళ్లలో అయితే అద్దెకి చేపట్టిన తాము పుండేట్లు సమ్మతించాలిగానీ సైనికులు కోరినట్లయితే రాష్ట్రప్రభుత్వము ఆ విషయంలో వారికి రక్షణ సమకూరుస్తుంది.

శ్రీ పి. కె. ఆత్రే విడుదలకు ఉత్తర్వు

బొంబాయి, అక్టోబర్ 14

మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాయక్ మహారాష్ట్ర పత్రిక సంపాదకుడు పి. కె. ఆత్రే ఎం. ఎల్. ఏ. విడుదలకు ఉత్తర్వు చేశారు.

శ్రీ ఆత్రే అక్టోబర్ 5 వ తేదీన భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడినారు.

శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మ

న్యూఢిల్లీ, అక్టోబరు 14

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మృతితో లోక్ సభ శాసనమండలికి ఏర్పడిన ఖాళీకి కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు శ్రీమతి అల్లూరి అన్నపూర్ణమ్మను కాంగ్రెసు అభ్యర్థిగా సెలక్టు చేసింది.

ఇండియా-చైనాల మధ్య ఉద్రిక్తతల సడలింపు

కొలంబో సమావేశరాజ్యాలకృషి ఆవశ్యకత

కైరో, అక్టో 14

రెండు అగ్రరాజ్యాలగు ఇండియా - చైనాల మధ్యగల ఉద్రిక్త సంబంధాల సడలించడానికి కొలంబో సమావేశ రాజ్యాలు కృషిచేస్తూ ఉండాలని ప్రసిడెంట్ నాసర్ శ్రీమతి సిరిమావో బండారునాయకే తమ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో సిలోన్ ప్రధాని పర్యటన పూర్తయిన సందర్భముగా విడుదల చేసిన ఈ ప్రకటనలో ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికై కొలంబో రాజ్యాలు ఇంతవరకు తీసుకున్న చర్యల సమీక్షించారని తెలుపబడినది.

వచ్చే సంవత్సరం అలీన రాజ్యాల సమావేశ పరచవలసిన అవశ్యకతను గూడా ఈ ఇద్దరు అంగీకరించారు. ఇట్టి సమావేశం సామరస్య వాతావరణాన్ని పెంచగలదని రాజ్యాల మధ్య సుహృద్భావాన్ని ఇనుమడించగలదని వీరభిప్రాయపడినారు. ఈఇద్దరుఅధ్యాయుధ పరీక్షల పరిమిత నిషేధ ఒప్పందాన్ని ఆహ్వానించారు. దక్షిణ వియత్ నామ్‌లోబౌద్ధులపైజరుగుతున్నఅత్యాచారాల ఖండించారు.

వైకౌంట్ విమాన ప్రమాదంపై దర్యాప్తు

న్యూఢిల్లీ, అక్టోబరు 14

సెప్టెంబర్ 11వ తేదీన జాకుపూరా సమీపంలో జరిగిన ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ వైకౌంట్ విమాన ప్రమాదాన్నిగూర్చి దర్యాప్తు చేయుటకు పంజాబు హైకోర్టు రిటైర్డు చీఫ్ జస్టిస్ జి. డి. ఖోస్లా నియమింపబడినారు.

ప్రస్తావన

పంచాయత్‌రాజ్ విజయానికి సమితులు జిల్లాపరిషత్తులు కృషి చేయాలి

హైదరాబాదు, అక్టోబరు 14

పంచాయత్ రాజ్ విజయవంతం కావడానికి జిల్లా పరిషత్తులు, పంచాయత్ సమితులు తీవ్ర పరిశ్రమ చేయాలని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

నేడు జూబ్లీ హాలులో పంచాయత్ రాజ్ ప్రాంతీయ సమావేశానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన తొమ్మిది జిల్లాల నుండి 172 మంది ప్రతినిధులు, వివిధ ప్రభుత్వశాఖల అధిపతులు ఈ సమావేశానికి హాజరైనారు.

నాల్గేళ్ళ క్రితం తాము ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజాస్వామీకరణ అధికార వికేంద్రీకరణవంటి సాహసిక చర్యను అమలు పరిచినప్పటి నుండి జరిగిన కార్యకలాపాలను శ్రీ సంజీవరెడ్డి సమీక్షించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో తాము కృషి చేయాలన్న భావనను ప్రజలు అవగాహన చేసుకోవడానికీ, ప్రజాస్వామ్య సత్ఫలితాలను అనుభవించడానికే తాము ఈ చర్య గైకొన్నామని అన్నారు.

ప్రజాస్వామ్యమన్నది మంత్రులకు, లేదా విజ్ఞానవంతులకే వర్తించరాదనీ, అది ప్రధానముగా సామాన్య వ్యక్తికి ఉద్దేశించబడినదనీ ముఖ్యమంత్రి తెలిపారు.

కాలంగడుస్తున్నకొద్దీ పంచాయతీ రాజ్ నిర్వహణ అనుభవం దృష్ట్యా తమ అభిప్రాయాలను, భావాలను మార్చుకోవలసివస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

వివిధ రంగాలలో ముఖ్యముగా వ్యవసాయ రంగంలో ఎట్టి మహత్తరమైన అభివృద్ధిని సాధించినట్టు తమకు కనిపించడంలేదనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

అడుగులాది ఎకరాలను వ్యవసాయ సేద్యం క్రిందికి తీసుకవచ్చినప్పటికీ, పంజాబు, మద్రాసు రాష్ట్రాలలో జరిగినట్టుగా, రాష్ట్రంలో ఉత్పత్తి అరదుకు అనుగుణ్యంగా లేదని అన్నారు.

ఈ సమావేశానికి హాజరవుతున్న ప్రతినిధులు, అధికారులు చర్చలు జరిపిన తర్వాత వ్యవసాయ ఉత్పత్తి రంగములోనే కాకుండా, గ్రామీణ ప్రాంతంలో నిరక్షరాస్యత నిర్మూలన, పశుగణాభివృద్ధికి సంబంధించి ఉత్తమ ఫలితాలు సాధించడానికిగాను కార్యక్రమాలను రూపొందించుకోగలరని ముఖ్యమంత్రి అన్నారు. విద్యావంతుల సంఖ్య పెరగడానికిగాను ఎలిమెంటరీ విద్యను విస్తృతపర్చాలనీ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 22 శాతం నిరక్షరాస్యులు ఉండటం గౌరవప్రదము కాదని అన్నారు.

పల్లెప్రాంతాల ప్రజల సరాసరి ఆదాయం చాలా తక్కువగా ఉందనీ పంచాయత్‌రాజ్ క్రిందవున్న ప్రాంతాలలోని ప్రజల ఆదాయం పెరగాలనీ, వాస్తవానికి ప్రతిరోజూ 5, 6 అణాల ఆర్జించడం కూడా కష్టమేననీ ముఖ్యమంత్రి అన్నారు.

దేశములో ప్రజాస్వామ్యం ఇంకా శైశవాస్థలోనే ఉందనీ అన్నారు.

రాష్ట్ర ప్రణాళిక పంచాయత్‌రాజ్ మంత్రి డాక్టర్ యమ్. చెన్నారెడ్డి తమ ఉపన్యాసంలో ఆంధ్ర ప్రదేశ్‌లో పంచాయత్‌రాజ్ పనిచేస్తున్న తీరును ప్రస్తావించారు.

ఇటీవలనే పంచాయత్‌రాజ్‌శాఖను ప్రణాళికాశాఖను వేరుచేయడం జరిగిందనీ, అందుమూలాన ఈ శాఖపై యెక్కువ శ్రద్ధవహించవచ్చనీ, దాని విజయం పైనే వికేంద్రీకరణ ప్రయోజనం ఆధారపడి ఉందని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

బృహత్తర చతుర్థ ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్‌కు బృహత్తరమైన చతుర్థ పంచవర్ష ప్రణాళిక ఉందనీ, దానికి 450కోట్లరూపాయలు వ్యయం కాగలదనీ, అందుకొరకు స్వీయసంపదను పెంచుకోవలసివస్తుందనీ, దానిలో పెద్ద మొత్తాన్ని గ్రామాల్లో వ్యయపర్చవలసి ఉంటుందనీ పంచాయత్ రాజ్ మంత్రి వివరించారు.

పరిపాలనలోఅనుసత్వం ఎదుర్కొంటున్న సమస్యలను, విషయాలను సాకల్యంగా పరిశీలించి, నిర్ణయాలు గైకొనాలనీ డాక్టరు రెడ్డి ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

1964 లో ఎన్నికలు

పంచాయత్ సమితుల ఎన్నికలు 1964 లో జరుగుతాయనీ, అందువల్ల రాష్ట్రమంతటా సౌహార్దవాతావరణంలో ఎన్నికలు జరగడానికి ఇప్పటి నుంచే ప్రయత్నం చేయాలనీ డాక్టరు చెన్నారెడ్డి అన్నారు.

కొన్ని ప్రాంతాల నుండి ఆందోళనకరమైన రిపోర్టులు అందుతున్నాయని చెప్పారు కొన్ని ప్రాంతాలలో ఎన్నికల నిర్వహణలోపం ఉండవచ్చనిలేదా అసాంఘికశక్తులు కలుగజేసుకోవచ్చనీ, వాటిని రూపుమాపాలనీ అన్నారు.

బహుళోద్దేశకాధికారాలు

పంచాయత్‌రాజ్ సంస్థలకు ఎక్కువ అధికారాలు బదిలీ చేయడం, ఎక్కువ బాధ్యతలు, పని అప్పజెప్పడమువంటి ప్రతిపాదనలను ప్రభుత్వము పరిశీలిస్తున్నదనీ ఆయన అన్నారు.

16గురు యు. పి. మంత్రుల ప్రమాణ స్వీకారం

లక్నో, అక్టోబరు 14

ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గపు మరో పదకొండుగురు మంత్రులు ఐదుగురు డిప్యూటీ మంత్రులు నేటి సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. వీరినికలుపుని మంత్రి మండలి సభ్యుల సంఖ్య 21. ముఖ్యమంత్రి శ్రీమతి కృపానీనీ కలుపుకొని ఐదుగురు మంత్రులు అక్టోబరు 2వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి

న్యూఢిల్లీ, అక్టోబరు 14

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సభ్యులు లాల్ బహద్దూరుశాస్త్రి ఈనెలలో లక్నో రాజ్‌కోట్ లకు వెళ్లుతారు.

శ్రీ శాస్త్రి రాజ్‌కోట్‌లో అక్టోబరు 15,16 తేదీలందు లక్నోలో 18వ తేదీ మండి మూడు రోజుల పాటు మకాంచేస్తారు.

శ్రీమతి బండారు నాయకే

సిలోన్, అక్టోబరు14

ప్రత్యేక విమానంలో నాల్గురోజుల పాటు జెకోస్లవేకియా పర్యటనకు సిలోను ప్రధాని శ్రీమతి బండారు నాయకే ఇక్కడి నుండి ప్రేగ్ కు వెళ్ళింది.

మనిసర్క్యులేషన్ కంపెనీపై పోలీసుల దాడి

హైదరాబాద్, అక్టో 14

రెండురోజుల క్రితం చిక్కడపల్లిలో గల రవి మనీ సర్క్యులేషన్ సంస్థ కార్యాలయాన్ని పోలీసులు సోదాచేసి కొన్ని రికార్డుల బ్యాకు అకౌంటు పుస్తకాలను ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ కంపెనీ కొందరిని మోసం చేసిందని ఫిర్యాదు రావడంవల్ల కేసు రిజిస్టరు చేసుకొని పోలీసులు ఈ దాడి చేశారు.

చిక్కడపల్లిలో సోదా చేయబడిన ఈ మని సర్క్యులేషన్ సంస్థ పేరు రవి మని సర్క్యులేషన్స్ కంపెనీ, చిలకలగూడాలోని దీని శాఖ గూడా సోదా చేయబడినది.

ఆరు గంటలసేపు పోలీసులు ఈ సోదాను జరిపారు. పోలీసులు ఈసందర్భంగా రు. 8 వేలు నగదును గూడా వశపరచుకున్నారు. ఇంతవరకు ఈ సంస్థవారెవరూ అరెస్టు చేయబడలేదు.

ఈ మనీ సిర్క్యులేషన్ సంస్థలో సభ్యులుగా చేరదలచిన రు మొదలు రు. 7,16 న. పై. కట్టాలి. అతను కొందరు సభ్యుల చేర్పించారు. ఆవిధం సభ్యుల వలయాన్ని పెంచిన ఒకొక్కరికి రు 8 వేల వరకు దొరుకుతుందని అంచనా.

ఈ సంస్థ దేశ వ్యాప్తంగా ప్రాచుర్యాన్ని పొంది మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్, మద్రాస్, మైసూర్ రాష్ట్రాల నుండి గూడా చాలా మంది సభ్యులుగా చేరారు. దీని పని పెరిగిపోయి వందమంది గుమాస్తాల పెట్టుకున్నారు. వారు రెండు షిఫ్టుల్లో రాత్రి 11 గంటల వరకు పనిచేయవలసి వచ్చేది.

ఏకీకృత పంచాయతీ బిల్లు

యావత్ రాష్ట్రానికి వర్తించే పంచాయత్‌బిల్లు వచ్చేనెల అసెంబ్లీ సమావేశములో ప్రవేశ పెట్టబడుతుందనీ ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యకలాపాలను అధికము చేయడానికిగాను పంచాయత్ అంతకు ముందు హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ భోజిరెడ్డి ఈ అతిథులకు, ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. రెండు రోజుల పాటు ఈ సమావేశం జరుగుతుంది.

జపాన్ ఉత్తర కోస్తాకు భూకంపపు తాకిడి

టోకియో, అక్టోబరు 14

జపాన్ ఉత్తర కోస్తాకు తీవ్రమైన భూకంపపు తాకిడి తగిలినందువల్ల కోస్తా ప్రాంతములదు ఉప్పెన కొన్ని గంటలపాటు వచ్చింది. జపాన్ ఉత్తర కోస్తాకోగల హొక్కైడో ఉత్తర హోనుషుదీవులకు భూకంపం తగిలింది.

రాజ్యాంగ చట్టం 17 వ సవరణ బిల్లు

విజ్ఞప్తులు పంపుకోడానికి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, అక్టో 14

1963 వ సంవత్సరంలోని రాజ్యాంగ చట్టం 17 వ సవరణబిల్లుపై పబ్లిక్ సంస్థలు, సంఘాలు, లేదా వ్యక్తులు తమ తమ విజ్ఞప్తులు పంపుకోడానికి గడువు 1963 నవంబరు 15 వ తేదీ వరకు పొడిగించాలని ఆ బిల్లు పరిశీలన నిమిత్తం ఏర్పాటైన సంయుక్త సంఘం నిర్ణయించింది.

ఈ సంయుక్తసంఘం పరిశీలించేనిమిత్తం, ఈ బిల్లుపైవిజ్ఞప్తులు పంపగోరే పబ్లిక్ సంస్థలూ, సంఘాలూ తమ విజ్ఞప్తులు 60 ప్రతులు చొప్పున లోక్ సభ కార్యదర్శి కాలయ కార్యదర్శికి[పార్లమెంటు భవనం, న్యూఢిల్లీ] 1963 నవంబరు 15 వ తేదీలోగా పంపుకోవాలి. విజ్ఞప్తులు అందచెయ్యడమే కాక ఈ సంఘం సమక్షంలో సాక్ష్యం ఇవ్వగోరే వ్యక్తులు అందుని మిత్తం ప్రత్యేకంగా విజ్ఞప్తి పంపుకోవలసి ఉంటుంది.

ఆర్థిక సాంఘిక రంగాలలో అభివృద్ధి

రాష్ట్రాల ప్రాంతీయ మండలులు సాధిస్తాయని శ్రీ నందా

చండీఘరు, అక్టోబరు 14

ప్లానింగు కార్యక్రమాలు మరియు ముఖ్య విధానాల అమలు పరచడంలో రాష్ట్రాల మండల సమితులు ప్రధానముగా తోడ్పడి జాతీయ లక్ష్యాల సాధనకు ఉపకరిస్తాయని కేంద్ర హోం మంత్రి గుల్జారీలాల్ నందా ఇక్కడ తెలిపారు

ఉత్తరరాష్ట్రాల మండలి ఏడవ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నందా ప్రజా సముధరణకై దేశంలో అమలు పరచవలసిన ఆర్థిక సాంఘిక కార్యక్రమాలేన్నో ఉన్నాయనివానినితీవ్రగతిన అమలు పరచాలని సూచించారు.

జాతీయాభివృద్ధి మండలికి రాష్ట్రాల ప్రాంతీయ మండలులు అధికంగా తోడ్పడుతవి. ఆవిధంగా సాంఘికఆర్థిక రంగాలలో అభివృద్ధిని త్వరిత పరుస్తున్నాయని వీరన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా నాల్గొనేలా సహకరించేలా పరిపాలనా విధానాలను అభివృద్ధి పరచాలని విధంగా ప్రభుత్వ సమర్థతను పెంపొందించాలని శ్రీ నందా అన్నారు.

లాకమిషన్ ఆఫీసు మార్పు

హైదరాబాద్, అక్టో 14

సెక్రటేరియట్ భవనాలకు యెదురుగా ప్రైవేటు భవనాలలో యింతవరకూ వున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లా కమీషన్ కార్యాలయం సెక్రటేరియట్ ఆవరణలో కొత్తగా కట్టిన భవనం మొదటి అంతస్తులోకి మార్చబడింది.

ఇక చేయవలసిందల్లా చైనాయే

న్యూఢిల్లీ, అక్టో 14

కొలంబో సమావేశ రాజ్యాలు కోరినవిధంగా భారత దేశము నడచుకున్నది. పరిహద్దువివాదం పై కొలంబో రాజ్యాల ప్రతిపాదనల ఆమోదించింది. ఇక ఏమైనా చేయవలసినది చైనాయే అని విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఒకరు తెలిపారు.

జైపూరు ఎ. ఐ. సి. సి. సమావేశం

న్యూఢిల్లీ, అక్టో 14

నవంబరు 3, 4 తేదీలందు జైపూరులోజరిగే ఎ. ఐ. సి. సి. సమావేశానికి హాజరు కావలసినదిగా పార్లమెంటులోని కాంగ్రెసు పార్టీ సభ్యులంతా కోరబడినారు.

పర్వత భాగ పతనం

రోమ్, అక్టో 14

గతవారం పర్వతభాగముకూలి పడినందువల్ల డాముతెగి నష్టం సంభవించిన ప్రాంతంలోనే మరికొంత పర్వత భాగం కూలివడుతున్నటుల వర్తమానం అందినది. ఇక్కడ సమీప గ్రామాల ప్రజలు ఖాళీ చేయబడుతున్నారు. ఈ పర్వతభాగం నిముషానికి అడుగు చొప్పున కూలివడుతున్నది.

బ్రాజిల్-ఇండియా వాణిజ్య ఒప్పందం

సంప్రదింపులు ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 14

బ్రాజిల్ వాణిజ్య ప్రతినిధి వర్గం నేడు అంతర్జాతీయ వాణిజ్య మంత్రి మనుభాయిషాను నేడు కలిసి ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాన్ని రూపొందించుకొనడం గూర్చి సంప్రదింపుల ప్రారంభించింది.

ఇప్పటివరకు ఈ రెండు దేశాల మధ్య పరిమిత ప్రాతిపదికపై వ్యాపారము జరుగుతున్నా ఒక ఒప్పందమంటూ చేసుకొనబడ లేదు.

సవంబరు 9 న శాసనసభ సమావేశం

హైదరాబాదు పబ్లిక్ గార్డెన్స్ లోని జూబిలీహాలులో 1963 నవంబరు 9 వ తేదీన సాయంత్రం 4 గంటలకు సమావేశం కావడానికి రాష్ట్రగవర్నరు ఆదేశించారు.

హైవేస్ కార్మికుల సమ్మె ముగింపు

హైదరాబాదు, అక్టోబరు 14

35 రోజుల నుండి కొనసాగుతున్న హైదరాబాదు, డివిజనల్ హైవేస్ ఉద్యోగుల సమ్మె నేడు విరమింపబడింది. రేపు వీరు పనిలో ప్రవేశిస్తారు.

సూడాన్ రైల్వేలకు ఇండియా రైలుపట్టాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 14

సూడాన్ రైల్వేలలో ఉపయోగించటానికి ఈదేశంలో ఖిలాయ్ ఉక్కు కర్మాగారంలో తయారు చేసిన రైలు పట్టాలను సుమారు 1,200 టన్నులు, యిప్పుడు ఆఫ్రికాకు రవాణాచేశారు.

భారతదేశంలో తయారయిన రైలు పట్టాలను వ్యాపారపద్ధతిలోవిదేశాలకు రవాణా చేయటం యిదేమొదటిసారి. విశాఖపట్టణంరేవునుంచివీటినిపంపారు

ఇదు మూలముగా భారతదేశానికి రూ. 55 లక్షలు విదేశ మారకము లభించగలదు. ఖిలాయ్ ఉక్కు కర్మాగారం నుంచి సూడాన్ రైల్వేలకు 12,500 టన్నులు రైలు పట్టాలను సప్లయ్ చేయటానికి చేసుకున్న ఒప్పందం కింద పంపిన మొదటి లోటాయిది.

నవం. 17నుండి 1965 జనవరి వరకు కజగం హిందీ వ్యతిరేకోద్యమం

మద్రాసు, అక్టో 14

హిందీ భాషను అధికార భాషగా ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా నవంబరు 17వ తేదీ నుండి 13 నెలల పాటు సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రదర్శిస్తే కజగం వారు నిర్వహించబోతున్నట్లు రాజ్య సభలో కజగం నాయకుడు శ్రీ సి. అన్నాదురై నిన్న ఒక ప్రకటన చేశారు.

మద్రాసు రాష్ట్రంలోను, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులోను, మైసూరు రాష్ట్రంలోని బెంగుళూరులోను, కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలోను ఈ ఉద్యమాన్ని కజగం నిర్వహిస్తుందట.

1965 జనవరి 1 వరకూ ఈ ఉద్యమము సాగుతుంది.

రాజ్యాంగంలో అధికార భాషకు చెందిన 17వ నిబంధనను తగులపెట్టడంతో మద్రాస్‌లో ఈ ఉద్యమాన్ని కజగం ప్రారంభిస్తుందట. మిగిలిన రాష్ట్రాల్లో రాజ్యాంగాన్ని తగులపెట్టడము నేరం కాదు కాబట్టి కేవలము కేంద్ర కార్యాలయాలు హిందీ ప్రచారక శిక్షణకేంద్రాల ముందు పికెటింగ్ సాగిస్తారట.

ప్రపంచంలో ఫ్యాషన్ల ప్రదర్శన

బెల్‌గ్రేడ్‌లో 9 దినాల ఉత్సవం

బెల్‌గ్రేడ్, అక్టో 14

"ప్రపంచంలో ఫ్యాషనులు" అనే ఒక విమాన్న ప్రదర్శనానికి నిన్న బెల్‌గ్రేడ్ నగరంలో యుగోస్లావ్ ఫెడరల్ ఎకనమిక్ ఛాంబరు ఉపాధ్యక్షుడు గాన్‌డాగో సావాకు ప్రారంభోత్సవం జరిపాడు.

ఇందులో భారతదేశముతో సహా 15 దేశాలు పాల్గొంటున్నాయి. రకరకాల దుస్తులు, అల్లిక దుస్తులు, రెడీమేడ్ దుస్తులు, పారదర్శకులు, సౌందర్యపోషక పదార్థాలు, ఆభరణాలు ఈ ప్రదర్శనలో ఉంచారు. 90 విదేశీ సంస్థలవారు 203 యుగోస్లావ్ సంస్థల వారు ఈ ప్రదర్శనలో తమ తమ ఉత్పత్తులను ఉంచారు.

పాశ్చాత్య అభిరుచులకు అలవాట్లకు అనువుగాఉండే భారతీయనూలు దుస్తులను 15 మిల్లులకు చెందిన ఉత్పత్తులను డిప్రదర్శిస్తున్నారు. తొమ్మిదిరోజులు సాగే ఈ ప్రదర్శనల్లో ప్రతిరోజూ రాత్రి ఆయా దుస్తుల విశేషాలను ప్రచారంచేసే ఫ్యాషన్ పరేడ్లు కూడా ఉంటాయి. భారతదేశం తరఫున ఫ్యాషన్ పెరేడు యీనెల 17, 18, 19 తేదీల్లో ఉంటుంది.

పంజాబ్ కాంగ్రెసు వాదులకు నిర్బంధ సైనిక శిక్షణ

చండీగఢ్, అక్టో 14

పంజాబ్‌లో 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సున్న కాంగ్రెసు వారి కందరికీ నిర్బంధ సైనిక శిక్షణ ఇవ్వబడగలదని నిన్న పంజాబు ముఖ్యమంత్రి సర్దారు ప్రతాపసింగు కైరాన్ ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో వెల్లడించారు.

తాను 63 సంవత్సరాల వయస్సువాడైనప్పటికీ తాను కూడా సైనిక శిక్షణ పొందగలనని ఆయన వెల్లడించారు కూడా.

ఈ సైనిక శిక్షణ 2 నెలలుంటుంది.

వ్యవసాయంలో రైతులకుసహాయపడే విజ్ఞాన నిమిత్తం కాంగ్రెసువాదులకు ఒకటన్నర మాసాల శిక్షణ కూడా ఉద్దేశించబడుతున్నది.

పంజాబ్ మంత్రిపై కోర్టు ధిక్కరణ నేరారోపణ

త్రోసివేత

న్యూఢిల్లీ, అక్టో 14

పంజాబ్ హోం మంత్రి శ్రీ మోహన్‌లాల్‌కు వ్యతిరేకంగా కోర్టు ధిక్కరణ నేరం ఆరోపించిన పార్లమెంటు సభ్యుడు అబ్దుల్ ఘనీదార్ దరఖాస్తును సుప్రీంకోర్టు నేడు త్రోసివేసింది.

దొంగతనాలకు ప్రయత్నించిన 4 గురు లంబాడీల పట్టుబడి

(గోలకొండ పత్రికవిలేఖరి)

జోగిపేట, అక్టో 14

జోగిపేట పోలీసు ఈమధ్య లక్ష్మీసాగరు లంబాడి తండాకుచెందిన నలుగురు లంబాడీలను రాత్రివేళ నిజామ్ సాగర్ రోడ్డులో కనుసానిపల్లి స్టేజి సమీపంలో దొంగతనం చేయుటకు ప్రయత్నించబోగ పోలీసులు అచూకి తెలుసుకొని అనుమానించి పట్టుకొని కేసు రిజిష్టరు చేసినారు; ఆలంబాడీల పేర్లు ఇవి:

లంబాడి సేమ్య, లంబాడి కేమ్య, లంబాడి సకియ, లంబాడి సోమ్ల.

లోకకృత్ సం॥ ఆశ్వయుజ బు॥ తదియోదయ 2-38 ఉ ఘ రా 2-28 ఉ వ 8-15 మొ: 9.59 వరకు 15 నరకచతుర్దశి (శాలివాహన శకము: 23-7-1885) 15-10-1968 మంగళవారము

"తాను దెగునేని బాంధవ దారపుత్ర మిత్రులను నజ్జనంబు లేమి టికి విగత చింతుఁడై గుహసొచ్చి యశ్రాంత బుద్ధిఁ దడవి కానంగ వలవదె తన్నుఁ దాన."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

15 అక్టోబరు 1968

మంగళ వారము

పాకిస్తాన్ నిజ స్వరూపము

—(o)—

ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సమావేశములో భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత్, ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ బి.యన్. చక్రవర్తి యిటీవల పాకిస్తాన్ ప్రతినిధి వాదనలకు జవాబుగా చేసిన ప్రసంగాలు ప్రశంసనీయముగా నున్నవి. భారత ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిత్, భారత శాశ్వత ప్రతినిధి శ్రీ చక్రవర్తి చేసిన ప్రసంగాల వలన ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ నిజస్వరూపము బట్టబయలయినదని చెప్పవచ్చును. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్‌ఫికర్ అలీ భుట్టో ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సమావేశములో మాట్లాడుచు భారత దేశానికి వ్యతిరేకముగా కల్లిబొల్లికబుర్లనువల్లించినాడు; పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుని ప్రసంగమును అధిక ప్రసంగమని వ్యాఖ్యానించవచ్చును. తమ దేశానికి అనవసరమయిన విషయాలను సైతము పాకిస్తాన్ ప్రతినిధి వర్గ నాయకుడు జుల్‌ఫికరు అలీ భుట్టో తన ప్రసంగములో ప్రస్తావించినాడు. కమ్యూనిస్టుచైనా మన దేశము మీద దురాక్రమణ జరుపలేదని పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుని వాదము; ఈ వాదము క్రొత్తదికాదు; చాల రోజుల నుండి అనేక వేదికలనుండి పాకిస్తాన్ చైనా పక్షము వహించి వాదించుచున్నది. చిట్ట చివరకు ఐక్యరాజ్యసమితిలో గూడ పాకిస్తాన్ చైనాకు నమ్మినబంటుగా వ్యవహరించి చైనాపక్షాన వాదనలకు తయారయినది. పాకిస్తాన్ యెత్తిన యీ పరమనీచమయిన "అపకారము" మనకు యెంత మాత్రమును ఆశ్చర్యము కలిగించదు, ఆశ్చర్యపడవలసినది అమెరికా, బ్రిటన్ తదితర పాశ్చాత్య రాజ్యాలలోని పాకిస్తాన్ స్నేహితులు మాత్రమే.

పాకిస్తాన్ ప్రతినిధి అధిక ప్రసంగములోని మరొక అంశము మక్‌మహన్ రేఖ. మక్‌మహన్ రేఖ న్యాయమైనది కాదని భారత-చైనా దేశాలమధ్య సరిహద్దుగా మక్‌మహన్ రేఖ నిలువజాలదని పాకిస్తాన్ ప్రతినిధి వర్గ నాయకుడు పిచ్చి పిచ్చిగా మాట్లాడినాడు. ఇందుకు భారత శాశ్వత ప్రతినిధి శ్రీ చక్రవర్తి తగిన సమాధానమునిచ్చి పాకిస్తాన్ విదేశాంగమంత్రివాదనను పటాపంచలు చేసినాడు; మక్‌మహన్ రేఖ వలెనే డ్యూరాండ్ రేఖ బ్రిటిష్ వారికాలమున స్థిరీకరింపబడినట్టిది; డ్యూరాండ్ రేఖ పాకిస్తాన్ - అఫ్గనిస్తాన్‌ల మధ్య సరిహద్దురేఖ. మక్‌మహన్ రేఖను గురించి అనుమానాలు కలిగినప్పుడు డ్యూరాండ్ రేఖ ప్రతిపత్తిని గూడ ప్రశ్నించకతప్పదు. శ్రీ చక్రవర్తి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశములో ఉద్ఘాటించినట్లు సకల ప్రపంచము యీ రోజు కమ్యూనిస్టుచైనా భారత సరిహద్దుల మీద దురాక్రమణను జరిపినట్లు ఒప్పుకొనుచున్నది; ఒక్క పాకిస్తాన్ మాత్రము చైనా దురాక్రమణ జరుపలేదని అర్థరహితమయిన వాదనలు చేయుచు తన అజ్ఞానాన్ని వెల్లడిచేసుకొనుచున్నది.

పాకిస్తాన్ మొదటినుండియు కమ్యూనిస్టుచైనాకు స్నేహ దేశమని జుల్‌ఫికరు అలీ భుట్టో ఐక్యరాజ్య సమితి ప్రసంగములో అసత్యము పలికినాడు; పాకిస్తాన్ ప్రతినిధి ప్రసంగము పూర్తిగా అబద్ధాల పుట్ట, తప్పుల తడక. మొదటి నుండియు కమ్యూనిస్టు చైనా తనకు స్నేహ దేశమైనచో సీటో, సెంటోలవంటి సైనిక సంధులలో పాకిస్తాన్ సభ్యత్వమును యెందుకు సంపాదించుకున్నదో మనకు తెలియదు కనీసము యిప్పటికైనా చైనాకు వ్యతిరేకముగా ఉద్దేశించిన యీ సైనిక సంధుల నుండి పాకిస్తాన్ విరమించుకొనవలెనే! జుల్‌ఫికరుఅలీ భుట్టో తన అధిక ప్రసంగములో పేకబ్బుల్లా కారాగార వాసము పట్ల కన్నీరును విడిచినాడు. న్యాయ స్థానము ఎదుట నిలుచుండి తనను తాను రక్షించుకొనడానికి షేకబ్బుల్లాకు అన్నిహక్కులు కల్పించబడినవి. కాని పాకిస్తాన్‌లో నిర్బంధములోనున్న వారికి దిక్కుమొక్కూ లేదు; పదహారు సంవత్సరాల నుండి న్యాయవిచారణయన్నది లేకుండా ఖాన్ అబ్దుల్ గఫారు ఖాన్‌ను నిర్బంధములో పడ వేసినారు. పాకిస్తాన్ సైనిక నియంతలు అమలు జరుపుచున్న యీ అమానుషత్వాన్ని ప్రపంచములోని స్వేచ్ఛాప్రియులందరు యేకకంఠముతో ఖండించవలసియున్నది. పాకిస్తాన్ పాలకుల నిజస్వరూపాన్ని బట్టబయలుచేసినందుకు ఐక్యరాజ్యసమితిలోని మన ప్రతినిధులను అభినందించక తప్పదు.

త్యాగరాజనౌకాచరిత్రం ఉదాత్త ఉత్తమ కార్యక్రమం

హైదరాబాదు, అక్టో 14

రామభక్తుడై శ్రీరాముని కీర్తించి సత్పే సువిదితుడైన త్యాగరాజు కేళీలోలుడైన అతిమానుష బాలుడు శ్రీకృష్ణుని గురించి సంగీత రూపకాన్ని రచించి వాగ్గేయకార స్థాయిని సుస్థిరము చేసుకున్న విషయం సాధారణముగా గుర్తుండదు, కేవలం సంగీత ప్రియులకు కూడా త్యాగరాజ కీర్తనలే పరిచితంకాని నౌకా చరిత్రలోని ఆయన రచన ఎక్కువ పరిచితంకాదు. ప్రహ్లాద భక్త విజయం, నౌకా చరిత్రం అనే రెండు సంగీత రూపకాల్ని శ్రీ త్యాగరాజు వ్రాశారు. అందులో నౌకా చరిత్రాన్ని కుమారి కమల తన బృందంతో సంగీత నృత్య రూపకంగా రూపొందించింది.

మద్రాసు భరత నాట్యాలయము తరఫున కుమారి కమల "నౌకాచరిత్ర" నృత్య రూపకాన్ని నిన్న రవీంద్ర భారతి థియేటరులో ప్రదర్శించింది. జాతీయ రక్షణనిధి నిమిత్తము ఏర్పాటైన కార్యక్రమాల్లో ఉదాత్తమైనది ఉత్తమ మైనది ఈ కార్యక్రమమనిపించింది. అందులో నూ నౌకా చరిత్రం వంటి త్యాగరాజ రచనను- అది తెలుగు భాషలో ఉన్నప్పటికీ- సాధనచేసి పిలుస్తున్నంతవరకూ భాషను అర్థమయ్యేట్లు ఉచ్చరింపజేస్తూ కుమారి కమల నృత్య రూపకంగా ప్రదర్శించడం అభినందనీయం. తెలుగు నాట నృత్యానికీ నృత్యనిలయాలకూ నృత్యాచార్యులకు ఏమీ లోటులేదని మనం చెప్పుకుంటాం. త్యాగరాజు మావాడని రొమ్ము గుద్దుకుంటాం. కాని నౌకా చరిత్రంవంటి నృత్య నాటకాన్ని కుమారి కమల చేపట్టి విజయవంతంగా ప్రదర్శించినతరువాత నైనా సంగీత, నృత్య రంగాలకు మనం చేస్తున్న సేవ కేవల ప్రచార మాత్రమేగాని క్రియా రూపమైనది కాదని మనస్సుకు తట్టకపోదు.

శ్రీ కృష్ణునితో కలిసి గోపికలు నౌకలో యమునానదిని దాటి విహారానికి పోవడం, గోపికల గర్వం అణచడానికి మధ్యలో శ్రీకృష్ణుడు తుఫాను కల్పించడం, గోపికలు సర్వాన్నీ త్యజించి పరమాత్మ పాదాలాశ్రయించిన తదుపరి తుఫాను తగ్గిపోయి అందరూ గ్రామానికి సుఖంగా తిరిగి రావడము ఇందలి ఇతివృత్తం.

ఈ ఇతివృత్తాన్ని అవగాహనపరచడంలో కుమారి కమల నాట్యాచార్యత్వము వహించి తన బృందాన్ని సుశిక్షితం చేసింది. భావప్రదర్శనలో సంప్రదాయకతను నొప్పించకుండా సులువుగా అవగాహన అయ్యే రీతిని అభినయం సాగించడం సాధారణకృషి వల్ల లభించే వైపుణ్యంకాదు. నృత్య రీతులద్వారాను, బృందంలోనిఒకవ్యక్తి నృత్యంచేస్తుంటే మిగిలినవారు అనుషంగికమైన అభినయాలు ప్రదర్శిస్తూ సందర్భోచితముగా ఆ సంఘటనకు మెరుగుదిద్దడానికి తోడ్పడడములోను కుమారి కమల కృషి ప్రశంసాపాత్రమనిపించకపోదు.

గోపికలుగా నర్తించిన కమల, రాధ, వాసంతి, లక్ష్మి, చంద్రలతో పాటు బాలకృష్ణుడుగా నర్తించిన ప్రతిభ ప్రేక్షకులను ముగ్ధుల్ని తన్మయుల్ని చేశారు. చివరకు దీపికానృత్యం వంటి సన్నివేశం ఒకటి కల్పించి అందులో సహజమైన స్నేహపూర్వకమైన దీపాలకు బదులు బ్యాటరీ సెల్స్‌తో ఏర్పాటుచేయబడే చిన్న విద్యుద్దీపాలు వాడడం అతశోభస్కరమనిపించలేదు నేపథ్యగానం, వాద్యమేళనం కూడా ప్రశంసనీయంగా ఉన్నాయి.

మోతుకూరు సమితి ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితి

చిన్న నీటి వనరులు శిస్తు రెమిషన్‌లకై విజ్ఞప్తి

బుజిలాపురం, అక్టో 14

రామన్నపేట తాలూకా మోతుకూరు సమితి ప్రాంతంలో వర్షాలు కురవనందున పైరులు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలుస్తున్నది. పంటలు నాశనమైనవంతు కూడా పండలేదు. ఈ సంవత్సరము ఆది నుండి కూడా ఒక్క భారీ వర్షమైనాయీతావునపడలేదట. చెరువులు, కుంటలలో 40రోజులకు సరిపోవు నీరు కూడా నిలువలేదు. ఈ ప్రాంతంలో కాలువలులేవు. భూమిపై గడ్డి మాడిపోయింది. మెట్ట పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతములో రైతులంతా వర్షాలపైనే ఆధారపడవలసియున్నది. కావున ప్రభుత్వము శిస్తుల రెమిషన్ యిచ్చి నీటి వనరులను కల్పించవలసినదిగా బుజిలాపురం పంచాయతి సర్‌పంచ్ శ్రీ సి. రాంరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

మొర్టిర్యాల గ్రామములో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

నల్లగొండ జిల్లా మోతుకూరు పంచాయతి సమితిలోని మొర్టిర్యాల గ్రామములో 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు గ్రామసహాయకుల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయబడినది. మొదటి రోజు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తం రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. తదనంతరము మండల అభివృద్ధి అధికారి, విస్తరణాధికారులు వివిధ విషయములపై మూడురోజులు హాజరైన 50 మంది గ్రామ సహాయకులకు శిక్షణ ఇచ్చిరి. గ్రామసహాయకుల సహాయముతో ఒక వీధి రోడ్డు మరమ్మతు చేసిరి. గ్రామ పాఠశాల నిర్మాణము కొరకు కొంత రాయి కూడా ప్రోగుచేయబడింది.

మొర్టిర్యాల ఒక చిన్న గ్రామము ఈ గ్రామములో పంచాయతి తరఫున రెండు పెట్రోమేక్సులు, ఒక రేడియో గ్రంథాలయము ఇతర వ్యవసాయ పనిముట్లు, కచ్చారోడ్లు, రెండు మంచి నీటి బావులు యింత వరకు సిద్ధము చేయబడినవి.

కాశ్మీర్ భూభాగాలు ఎవరాక్రమించుకొని ఉన్నా హక్కును మేమువదులుకోము

—నూతన ముఖ్యమంత్రి షంసుద్దీన్

శ్రీనగర్, అక్టో 14

బలవంతాన చైనా ఆక్రమించుకొని ఉన్నా పాకిస్తాన్ ఆక్రమించుకొని ఉన్నా తమ భూభాగంపై హక్కును కాశ్మీర్ ప్రజలు వదులుకోరని కాశ్మీర్ నూతన ముఖ్యమంత్రి షంసుద్దీన్ ప్రకటించారు.

పాకిస్తాన్ - చైనాలు దురాక్రమణ పరులైన స్నేహరాజ్యాలనీ ఆసియాలోను ప్రపంచంలోను శాంతికి ప్రమాదకారులుగా ఈ రాజ్యాలు గూడుపుఠాణికి దిగాయనీ షంసుద్దీన్ అన్నారు.

జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ షంసుద్దీన్ తొలి విధాన ప్రకటన కావించి చైనా దురాక్రమణ సందర్భముగా ప్రాణాలు కోల్పోయిన సైనికులకు జోహార్లర్పించారు.

స్వాతంత్ర్యంఉన్న భారత దేశంలో భాగంగా ఉంటున్నందుకు, కాశ్మీరుడు ప్రతి వ్యక్తీ గౌరవంగా జీవించగల అవకాశాలున్న భారత దేశంలో చేరినందుకు కాశ్మీర్ గర్విస్తున్నదనికూడా షంసుద్దీన్ అన్నాడు. పాకిస్తాన్ దురాక్రమణలోఉన్న అజాద్ కాశ్మీర్‌లోనివసిస్తున్న 14 లక్షల ప్రజలు ప్రజాస్వామిక హక్కులు అనుభవించ లేకుండా పోతున్నందుకాయన విచారము వ్యక్తపరిచారు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న తటస్థనీతికి షంసుద్దీన్ పూర్తి బలాన్ని ఇవ్వగలమని కాశ్మీర్ ప్రజల తరఫున వారు వ్యక్తపరిచారు. కాశ్మీరులో లద్దాఖ్, కాశ్మీర్, జమ్ము భాగాలున్నప్పటికీ ప్రాంతీయ తత్వాలకు తాము లోనుకాబోమన్నారు.

అధికారాన్ని వికేంద్రీకరించి పంచాయతుల పరంచేయడానికి షంసుద్దీన్ పథకం విజయవంతంగా అమలు జరపబడగలదన్నారు.

కాశ్మీర్ మంత్రులపైగల ఆరోపణలను జాతీయ మహాసభ పరిశీలించగలదని కూడా షంసుద్దీన్ ప్రకటించారు.

మాజీ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ ఇంట ఈ సమావేశం నిన్న జరిగింది.

నూతన ముఖ్యమంత్రి షంసుద్దీన్‌కు బక్షీ స్వాగతం చెప్పారు. కాశ్మీర్‌లో ఏ సంస్థనూ కాంగ్రెస్ ప్రాంతీయ యూనిట్‌గా కార్యవర్గం గుర్తించబోదు అని తీసుకోబడిన నిర్ణయాన్ని ఆతడు అభినందించాడు. సంస్థను పునరుద్ధరించి పునరుజ్జీవింపజేయడానికి జాతీయ మహాసభ మూడు సభలను వేస్తుందని కూడా ఆతడన్నాడు.

దేశ జనాభానుచూసి ఆందోళన పడరాదు

శ్రీ నర్సింహం వెల్లడి

హైదరాబాద్, అక్టో 14

దేశంలోని జనాభానుచూసి ఆందోళనపడవలసిన అవసరంలేదనీ, పారిశ్రామికీకరణవంటి ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు పర్చడంద్వారా బ్రహ్మాండమైన శ్రామికశక్తిఉత్పన్నం కాగలదనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళిక అభివృద్ధిశాఖా కార్యదర్శి శ్రీ నరసింహం ఇక్కడ అన్నారు.

ఉస్మానియా పట్టభద్రుల సంఘం సలహా కేంద్రం ఆధ్వర్యాన జరిగిన సదస్సులో ప్రణాళిక శాఖ కార్యదర్శి మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ భవిష్యత్తులో సముచితమైన వృత్తిని చేపట్టడానికి అనువుగా విద్యార్థులకు సహకరిస్తున్నందుకు ప్రశంసించారు.

కార్యదర్శి శ్రీ ఏ. సీతారామిరెడ్డి కృతజ్ఞతలు తెల్పారు.

శ్రీ నెహ్రూ ఢిల్లీకి ప్రయాణం

దెహ్రాడూన్, అక్టో 14

భారత ప్రధాని శ్రీ నెహ్రూ మూడుదినాల విశ్రాంతి మకాం అనంతరము ఈ వేళ హెలికాప్టర్‌లో ఢిల్లీకి వెళ్ళారు.

సుపరిచితమైన 8 త్యాగరాజ కృతులు సమ్మోహనకరంగా వినిపించబడ్డాయి. ఓడను జరిపే ముచ్చట (సారంగ), ఏ నోములు నోచితిమో (పున్నాగవరాళి) గంధము పుయ్యరుగా (పున్నాగవరాళి) ఇటుపంటివి అద్భుతముగా వినిపించబడ్డాయి, అభినయించబడ్డాయి కూడా.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నిన్నటి తొలి ప్రదర్శనానికి ప్రధానాతిథిగా వచ్చారు కుమారి కమల ఈ నృత్యనాటకాన్ని నగరములో ప్రదర్శించడం ఇదే తొలి పర్యాయము. విశ్వకళా ఇంప్రెరియోలో తరఫున శ్రీమతి స్నేహలతా భూపాల్ స్వాగతం తెలిపారు.

(మా.వి.)

బలవంతానకమ్యూనిస్టు జండాల ఎగురవేత

కాంగ్రెసువాదులపై చింతకాని ప్రాంతంలో అకృత్యాలు

ఖమ్మం, అక్టో 14

ఖమ్మంతాలూకా చింతకాని ప్రాంతంలో కమ్యూనిస్టుల దౌర్జన్యచర్యలు ప్రజానీకమును కాంగ్రెసు కార్యకర్తలను ఎంతో ఆందోళన పరుస్తున్నట్లు తెలియవస్తున్నది. ఒక కార్యక్రమం ఏర్పాటుచేసుకొని కమ్యూనిస్టులు బస్వాపురం, రామకృష్ణాపురం కొండలప్పగూడెం గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలనుకొట్టి వారికేతకమ్యూనిస్టుపార్టీ జండాలను బలవంతముగా కట్టిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ దురాగతాలను పోలీసులకు తెలియజేసినవారిని తిరిగి కొట్టుట జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఈఅలజడుల విషయమై పైమూడు గ్రామాలకుచెందిన ప్రజలు చింతకాని పోలీస్ సబ్‌యిన్‌స్పెక్టరుకు ఉన్నతాధికారులకు జిల్లా కాంగ్రెసు సంఘానికి తెలియపరిచినట్లు తెలుస్తున్నది.

(స్వ. వి.)

ప్లాస్టర్ పట్టి వేసేందుకు రు. 20

వనపర్తి తాలూకా ప్రభుత్వ వైద్యశాలలో డిమాండు

[స్వ.వి]

వనపర్తి, అక్టో 14

వనపర్తి తాలూకా ప్రభుత్వపు వైద్యశాలలో డాక్టర్ల అక్రమచర్యలు లంచగొండితనాలు మితిమీరుచున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. రోగులు డాక్టర్ల యిండ్లకు వెళ్ళి ముడుపులు చెల్లించనిదే సరిఅయిన చికిత్స జరుగదట. ఇటీవల వనపర్తి తాలూకాలో రంగాపురం గ్రామస్థుడగు నారాయణ్ రెడ్డి అను పిల్లవానికి చెయ్యి విరిగిపోయినందున ఆ కుర్రవానిని వనపర్తి ప్రభుత్వపు వైద్యశాలకు తీసుకుపోయి చూపిస్తే రు. 20 ఇస్తే ప్లాస్టరు పట్టి వేస్తామని చెప్పినారట. పిల్లవాని సంబంధీకులు డబ్బుకోసం మూడురోజులు ప్రయత్నాల్లోఉండగా సాదా పట్టీ కూడ డాక్టర్లు కట్టలేదని చెప్పుకొన్నారు. ఆ పిల్లవానిని తిరిగి ఇంటికి తీసుకుపోయి నాటువైద్యం చేయించారట.

ప్రపంచ ప్రఖ్యాతినందిన రేసింగ్ డ్రయివరు గ్రాహం హిల్ బ్రిటన్, ఇటీవల విజేతగా ట్రోఫిని స్వీకరించారు. ఆయన 312 మైళ్ళ రేసును 95.14 మైళ్ల వేగంతో కారునడిపి గెలిచారు.

హిందీ 'ఉత్తమ' ఫలితాలు

హైదరాబాద్, అక్టోబరు 14

హైదరాబాదు హిందీ ప్రచారసభ వారి "ఉత్తమ" పరీక్ష ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడుతున్నాయి: మదుమూరు కేంద్రము ఫలితాలు మాత్రము నిలిపివేయబడ్డాయి:

ప్రథమశ్రేణి మెరిట్ వారీగా యీ దిగువ వారు ఉత్తీర్ణులయ్యారు:

2060 కుమారి ఎలిజబెత్ [బొరంగాబాద్], 2662 శ్రీకాంతి హార్దీకరు [హైదరాబాదు], 1037 పి. కిష్టయ్య [తిరుమలగిరి, సికింద్రాబాద్], 2371 కుమారి శోభారాణి శ్రీవాత్సవ (హైదరాబాద్), మొదటి ఇరువురూ ఒకే రాంకులో ఉత్తీర్ణులయ్యారు.

ప్రథమ

153 534 1037 1464 68 70 2042 50 51 60 61 94 2280 84 2335 71 2619 62.

ద్వితీయ

26 34 35 66 73 75 89 91 99 104 5 11 19 23 28 43 45 46 51 52 55 57 95 203 4 5 6 13 17 33 46 50 51 52 57 58 60 61 62 63 67 72 76 80 87 90 97 98 308 19 28 36 38 40 42 44 46 47 48 50 51 53 54 58 60 63 76 77 83 86 87 88 89 94 400 4 5 27 68 70 83 84 529 33 35 38 39 603 6 8 9 26 33 57 59 64 68 83 85 87 88 89 95 723 28 39 44 64 68 73 80 91 804 6 72 78 85 91 99 900 2 5 18 24 25 56 60 1100 10 12 13 14 18 20 27 28 29 31 41 43 44 63 64 65 67 70 72 87 1110 16 26 27 34 41 89 90 1203 10 26 40 88 99 1301 44 57 65 67 77 97 1402 3 4 15 17 27 53 61 62 69 78 80 90 92 96 97 98 1503 7 9 10 11 12 57 73 79 1636 80 83 91 1739 40 47 61 63 71 76 82 96 1801 6 7 10 12 13 18 21 22 34 47 63 68 90 1931 34 53 57 69 74 2013 23 27 36 38 41 43 47 48 53 55 56 62 63 64 65 70 83 91 2102 7 8 9 10 14 17 19 22 26 29 30 32 41 48 49 50 63 76 90 91 96 2223 25 49 56 62 72 74 78 81 83 87 93 94 97 98 2305 8 9 10 12 15 23 26 28 34 36 45 47 59 92 94 95 96 97 98 2400 41 46 50 54 60 71 72 73 76 96 2500 11 12 16 19 21 26 27 28 60 63 64 66 69 71 99 2600 14 15 16 17 18 23 30 38 39 45 46 47 59 63 67 85 2717 40 49 60 62 65 69 70 85 90 2801 3 7 58 59 61 62 65 72 74 75 81 86 2909 27 44 45 50.

తృతీయ

1 2 9 12 16 19 20 21 22 23 24 25 27 28 31 33 36 37 40 42 43 45 49 51 53 56 57 58 61 63 64 69 70 74 76 78 80 84 86 87 88 95 96 97 98 100 3 7 8 10 12 13 14 15 16 18 21 24 25 26 29 31 32 33 34 35 36 37 38 39 40 41 42 58 59 60 61 63 65 94 96 97 98 200 2 7 9 11 12 14 15 16 18 19 20 21 22 23 24 25 26 31 32 34 35 36 37 38 39 41 42 48 53 55 56 59 64 66 68 71 77 78 81 83 88 89 91 92 93 95 99 300 3 4 5 9 10 14 18 20 23 25 27 29 32 39 43 49 52 55 59 62 65 66 68 74 75 78 79 80 81 82 85 92 93 95 97 98 99 401 2 3 8 11 12 29 30 31 33 36 44 47 49 50 51 52 54 55 59 60 62 66 67 69 71 72 75 76 78 87 88 89 91 92 93 98 99 500 1 4 5 7 8 12 14 16 23 24 25 32 47 54 56 60 64 65 66 67 82 85 86 87 95 600 2 4 5 10 15 16 24 39 40 41 42 43 44 45 46 47 49 50 51 55 56 61 62 63 69 70 71 72 76 80 81 86 90 91 92 97 98 703 5 8 11 12 13 17 19 20 22 24 26 31 33 36 37 38 40 41 43 45 46 47 48 49 50 54 55 63 65 66 67 69 71 75 76 77 79 81 84 85 86 87 88 89 90 92 93 94 95 96 97 800 1 3 5 22 24 25 26 27 31 34 35 39 43 49 51 52 53 54 56 62 63 66 67 68 69 71 73 76 75 76 79 80 81 82 83 84 87 89 90 94 95 98 901 6 7 8 9 10 16 19 20 22 23 28 29 30 31 35 36 39 40 41 42 43 44 45 46 47 48 50 1 52 53 54 55 57 58 59 64 74 76 77 78 79 85 88 89 90 91 94 96 97 98 99 1002 3 4 6 7 8 15 21 22 24 25 26 30 32 33 34 35 36 40 42 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 60 61 62 66 69 71

(చివరిపేజీ చూడుడు)

కొత్తపాల్వంచవద్ద ధర్మల్ కేంద్ర నిర్మాణం

నిర్మాణ కార్యక్రమాల కొనసాగింపు;

1965 అంతానికి విద్యుదుత్పాదన మొదలు

కొత్తగూడెం, అక్టో 14

కొత్తగూడెంలో 120 మెగావాట్ల విద్యుదుత్పాదనకు ఉద్దేశించిన ధర్మల్ కేంద్రం నిర్మాణకార్యక్రమం చురుగ్గా సాగుతున్నది. ఇక్కడికి 7 మైళ్ళ దూరానగల కొత్త పాల్వంచవద్ద ఈ ధర్మల్ కేంద్రంకోసం అవసరమైన 1100 ఎకరాల్లో కొంతభూమి సేకరించి కట్టడాలు నిర్మిస్తున్నారు. సిబ్బందికి అవసరమయిన క్వార్టర్లు కూడా నిర్మించ బడుతాయి.

ఇప్పటికే 80 వరకూ సిబ్బంది ఇళ్ళు నిర్మాణమైనాయి. ఈ ధర్మల్ కేంద్ర స్థాపనకోసం 35 లక్షలు కేటాయించబడింది.

నీటిసప్లయి, అప్రోచిరోడ్ల నిర్మాణం, పవర్‌హౌస్ నిర్మాణానికి విద్యుత్తంతుల యేర్పాటు మున్నగునవి అన్నీ సాగుతున్నాయి. నిర్మాణ సమయంలో విద్యుద్దవసరాలు తీర్చడానికిగాను 2 వేల కిలోవాట్ల డీసెల్ జెనరేటర్ ఒకటి యేర్పాటు చేశారు. సిబ్బంది నివాసాలు యేర్పాటయ్యే కాలంనీకి విద్యుత్తుసప్లయి చేసే నిమిత్తం మరో 200 కిలోవాట్ల డీసెల్ జెనరేటర్ కూడా యేర్పాటు చేయబోతున్నారు.

పవర్‌హౌస్ నిర్మాణమయ్యే స్థలం సమీపాన లక్షా 50 వేల గ్యాలన్‌ల నీరుపట్టే భూగర్భ రిజర్వాయర్ కూడా నిర్మాణమవుతున్నది. సిబ్బంది ఇండ్ల సమీపాన లక్షా 25 వేల గ్యాలన్‌ల నీరు పట్టే మరో రిజర్వ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కేంద్ర వస్తుక్రయశాఖ, డైరెక్టరు కార్యాలయం, బషీర్‌బాగ్ ప్యాలెస్, హైదరాబాదు-దక్కన్.

టెండర్ నోటీసు

దిగువ పేర్కొన్న వస్తువుల సరఫరాకై మిక్కిలి తక్కువ ధరలు చెప్పే సీలుచేయబడిన జాబితాలు రెండు, పైన సరైన చిరునామా గలవి కావలెను.

వరుస సంఖ్య	టెండరు నెం., వస్తువులు	టెండరు ఫారం ధర	బయానా సొమ్ము	ముగింపు కాలం తేదీ	తెరిచేకాలం, తేదీ
1.	టి.ఎ.ఎస్/డబ్ల్యు ఎఫ్/1/64-65/103	8.06 న.పై.	300	21-11-1963 మధ్యాహ్నం 2-00 గంటలు	21-11-63 మధ్యాహ్నం 3-00గంటలు

1964-65 సంవత్సరానికి రేటు కాంట్రాక్టు ప్రాతిపదిక పై వివిధ రకాల కొయ్యసామగ్రి

సరఫరాకు సంబంధించిన వివరాలను, సాధారణ షరతులను తెలిపే టెండరు ఫారాలను, కేంద్ర వస్తుక్రయశాఖ డైరెక్టరు కార్యాలయం, బషీర్‌బాగ్ ప్యాలెస్, హైదరాబాదు, నుంచి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కేంద్ర వస్తుక్రయశాఖ డైరెక్టరు ఖాతాలో జమకట్టుకుందుకు వీలుగా హైదరాబాదు స్టేట్ బ్యాంకు పేరునగల రూ. 3-06 న. పై. డిమాండ్ డ్రాఫ్టు లేక దిగువ పద్దులో జమకట్టుకొనే చలానాలను కాని యిచ్చి, 16-11-63 వరకు పొందవచ్చును.

పెద్ద పద్దు: XX సప్లయిస్ అండ్ డిస్పోజల్సు

చిన్న పద్దు: (ఎ) సప్లయిస్ అండ్ డిస్పోజల్సు అండ్ అదర్ మిసిలేనియస్ రిసీప్టు

సబ్-హెడ్: కేంద్ర వస్తుక్రయశాఖ

వివరాలు: నెం. టి.ఎ.ఎస్./డబ్ల్యు ఎఫ్/1/64-65/103 గల టెండరు ఫారమ్ అమ్మకం.

వస్తువుల స్పెసిఫికేషన్లు మున్నగు వాటిని సూచించే స్కెచ్‌లను కూడా యీ కార్యాలయం నుంచి, పై పద్దులో జమకట్టుకొనుటకు వీలైన డిమాండ్ డ్రాఫ్టు లేక చలానా రూపంలో రూ. 1-50 న. పైలు అమ్మకం పన్నుక్రింద మరొక రూ. 0-03 న. పై. చెల్లించి పొందవచ్చును.

సం. పి. ఎల్. శివరామ్, ఐ. ఎ. ఎస్.

డైరెక్టరు,

కేంద్ర వస్తుక్రయశాఖ,

బషీర్‌బాగ్ ప్యాలెస్, హైదరాబాదు.

ఆనందప్రదమైన వాతావరణంలో

మీ లంచ్ & డిన్నర్

* తాండూరి చికెన్
* మొగలాయ్ & పంజాబి, పదార్థము
* కోరబడే లికర్స్ & వైన్స్

శావయ్ (ఏర్ కండిషన్డ్)

రెస్టారెంట్ & బార్

గన్‌ఫౌండ్రి, ఫోన్: 35623. హైదరాబాద్.

(SABA)

వచ్చే మార్చి నాటికి రైతులకు విద్యుత్తు సరఫరా

మహబూబ్‌నగర్‌లో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. హామీ

మహబూబ్‌నగరు, అక్టో 14

తుంగభద్రప్రాజెక్టునుండి హైదరాబాదు వెళ్ళుతూ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావు ఇచటికి వచ్చిన సందర్భంలో ఈనెల 9 వ తేదీ స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యాలయములో సమావేశము ఏర్పాటు చేయబడినది. డి.సి.సి. అధ్యక్షులు కె. సిద్ధిలింగప్ప స్వాగతము చెపుతూ మహబూబునగర జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరా కాని గ్రామాలు చాలా కలవనీ ముఖ్యంగా వ్యవసాయ రంగంలో రైతులకు ఈ జిల్లాలో అవసరమైన విద్యుత్తులభించటము లేదనీ మూసాపేట, నవాపేట, కోయిళ్ళకొండ వంటి పెద్దగ్రామాలకు విద్యుచ్ఛక్తి అవసరమని వివరించారు. సమర్థవంతులయిన ఉద్యోగులను పంపి జిల్లాలో జరుగుచున్న విద్యుచ్ఛక్తి నిర్వహణ లోపాలను సవరించాలని కోరారు.

శ్రీ జె.వి. నరసింగరావు మాట్లాడుతూ విద్యుచ్ఛక్తి సరఫరాలో సాంకేతిక లోపాలు చాలావరకుగలవనీ వాటిని సరిదిద్దుటకయి ప్రయత్నములు జరుగుచున్నవనీ చెప్పారు తృతీయప్రణాళికలో విద్యుచ్ఛక్తి సరఫరాను అనుకున్న లక్ష్యానికి హెచ్చుగా మొదటి దశలో పూర్తి కావటమువల్ల మిగతా గ్రామాలకు నాల్గో ప్రణాళికలో నలుబది కోట్లు వెచ్చించే పథకం రూపొందించబడినదని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాబోవు మార్చినెలనాటికి వ్యవసాయరంగంలో రైతులకు విద్యుచ్ఛక్తి సక్రమంగా సరఫరా చేయబడుతుందని చెప్పారు. నిబ్బందినిగూర్చి తెల్పుతూఈజిల్లాలోనే కాక ప్రతిజిల్లాలోని విద్యుచ్ఛక్తి నిబ్బందిని మార్చుటకయి కృషి జరుగుతున్నదని వివరించారు.

వనపర్తి పంచాయతీ సమితి

మరూచి నిర్మూలన వారోత్సవ సందర్భములో వనపర్తి పంచాయతీ సమితిలోగల ఆయా గ్రామాల ప్రజలకు మరూచి టీకాలు ఇవ్వబడినవి. ఈ సమితిలో ప్రస్తుతము ఆయిల్ ఇంజెన్లు వ్యవసాయ బావులకు సబ్సిడీ బావులకు కమ్యూనిటీ బావులకు గ్రామీణ రైతుల నుండి దరఖాస్తులు తీసుకొనబడుచున్నవి. దాదాపు నాల్గు గ్రామాలలో గ్రామీణ రేడియో గోష్ఠుల ఏర్పాట్లు చేయబడినవి. గత సెప్టెంబరు మాసములో అత్యవసర సమావేశము గావింపబడి ప్రస్తుతము రైతులనుండి తకావీ ఋణాలను వసూలు చేయక వాయిదా వేయాలని రెవిన్యూమంత్రికి ఒక మెమొరాండం పంపించారు. అభివృద్ధి ప్రణాళికలపట్ల గ్రామపంచాయతీ కమిటీలు చాలా వరకు శ్రద్ధచూపుచున్నవి.

మన్నెంకొండ దేవస్థానం కమిటీ

ఈనెల 5 వ తేదీ శ్రీరాంకరణ్ ఆర్.డి.ఓ. అధ్యక్షతలో మన్నెంకొండ దేవస్థాన కమిటి సమావేశమైరాబోవు సంవత్సరానికై నూతన కార్యవర్గమును ఈ విధంగా ఎన్నుకున్నది.

బి. రాఘవేంద్రరావు-అధ్యక్షులు. కె. కృష్ణారెడ్డి - కార్యదర్శి. సభ్యులు: యస్. పుల్లయ్య, మహేంద్రనాథ్-ఎం.ఎల్.ఏ, బుచ్చిరెడ్డి, రాంరావు, జయలక్ష్మమ్మ, రమణమ్మ, చంద్రమౌళి, రాంకరణ్, వెంకట రామారావు- తహసీల్‌దారు, ఆస్థానా.

.....

నాగసానిపల్లి పాఠశాల అభివృద్ధి

8 వ తరగతి, మధ్యాహ్న భోజనసదుపాయాల ప్రారంభోత్సవం

నాగసానిపల్లె, అక్టో 14

శాసన సభ్యురాలు శ్రీమతి యస్. లక్ష్మీదేవి అధ్యక్షతన ఎనిమిదవ తరగతికి మధ్యాహ్న భోజన సదుపాయానికి ప్రారంభోత్సవం జరిగింది. మెదకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ యం. బాగారెడ్డి 5వ తేదీన జరిగిన ఈసభలో ప్రారంభోత్సవం జరిపారు.

సమావేశమునకు పూర్వముశ్రీబి. హన్మయ్య శ్రీ కె. ఆళయ్య శ్రీ జి. అనంతరావు ఉపసర్‌పంచ్- పూలమాలలు వేశారు.

శ్రీ జి. అమృతరావు ప్రధానోపాధ్యాయులు- శ్రీ పి. రాంలింగం సర్‌పంచ్- సన్మాన పత్రాలు చదివారు.

శ్రీమతి యస్. ఎల్. దేవిమాట్లాడుతూ మానవునికి విద్య, ఆరోగ్యం ముఖ్యావసరములని అన్నారు. శ్రీ పి. దుర్గారెడ్డి-విద్యా మితి అధ్యక్షుడు-పాఠశాల తొలి నుండి తుదివరకు జరిగిన చరిత్రను వివరించారు. శ్రీ జగపతి రావు-మెదకు సమితి అధ్యక్షులు-నేటి కాల పరిస్థితులలో వ్యవసాయ ప్రాధాన్యం వక్కాణించారు. శ్రీ రాజారాం చంద్రారెడ్డి పాపన్నపేట్-విద్య. ఆరోగ్యం, వ్యవసాయము ఎంత అవసరమో మనదేశ రహదారులు గూడా అంత అవసరమన్నారు.

శ్రీ రామానుజాచార్యులు, బి. డి. ఒ, అల్లాదుర్గు- శ్రీ పి. రాంలింగం సర్‌పంచ్- కూడా ప్రసంగించారు,

.....

మహిళా కళాశాలలో వన్యమృగవారం

హైదరాబాదు, అక్టోబరు 13

అక్టోబరు 9వ తేదీన మహిళాకళాశాల దర్బార్‌హాల్‌లో వన్యమృగ సంరక్షణ వారోత్సవం వైభవముగా జరిగినది.

ఇక్కడ పనిచేస్తున్న అమెరికా అధ్యక్షుని శాంతిదళంసభ్యులు కుమారి రోసాలింక్ వనలాడింగమ్ ప్రధాన అతిథిగా ఉండినారు. ఈ వారోత్సవం ప్రాముఖ్యమును పేర్కొంటూ, వన్యమృగాలను సంరక్షించాలని డాక్టరు శ్రీ దేవీ అన్నారు. డా॥ శ్రీదేవి చదివిన శపథాన్ని విద్యార్థులు, అధ్యాపకులు సామూహికంగా చదివారు.

ఇండియాలోని వన్యమృగాలను చూసి తాము ముగ్ధులయ్యామని కుమారి వనలాడింగమ్ తెల్పారు.

విద్యార్థి సంఘంఅధ్యక్షురాలు సుశీలా నారాయణరెడ్డి కృతజ్ఞతలతో ఉత్సవం పరిసమాప్తమైనది. అటవీ శాఖ వారు ఏర్పాటు చేసిన ఫిలిమ్ షో, ప్రదర్శింపబడినది.

.....

కాన్పూర్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా

కాన్పూర్ అక్టోబర్ 14

అధికారులు తీసుకున్న అత్యవసర చర్యలవల్ల కాన్పూర్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి బాగుపడింది. విద్యుత్ కొరత మరో ఐదు రోజుల్లో పూర్తిగా నివారణ కాగలదు.

కాన్పూర్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా వ్యవస్థ గృహోపయోగానికేకాక పారిశ్రామిక సంస్థలకు గూడా విద్యుత్తును సరఫరా చేస్తున్నది.

నగరంలో నేడు

మధ్యాహ్నం 2.5 గంటలకు సికింద్రాబాదులోని గాంధీ ఆసుపత్రిలో డా॥ జి. సుబ్బారావు "చిన్నతరహా గాయాల చికిత్సా విధానాలపై" ప్రసంగిస్తారు.



ప్రఖ్యాత క్రికెట్ ఆటగాండ్రు లెక్సడెక్సుటరు (ఇంగ్లాండ్), ఫ్రాంకువోరల్ వెస్టిండీస్)లు ఇటీవల బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో విందుకు ఆహ్వానింపబడినప్పటి చిత్రం

క్షయచీట్లు అమ్మకంలో కడపజిల్లా అగ్రస్థానం

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు నిర్మాణం కూడా

హైద్రాబాదు, అక్టో 14

పదమూడవ క్షయవ్యాధి నిరోధక చీట్ల అమ్మకం ఉద్యమంలో ఎక్కువ వసూళ్ళు సాధించి కడపజిల్లా అగ్రస్థానం వహించినట్లు తెలుపబడుతున్నది.

జిల్లా క్షయవ్యాధి నిరోధక సంఘం కార్యదర్శి డా॥ ఆర్. ఎన్. రెడ్డి రు. 10500 విలువగల టి. బి. చీట్లు సప్లయి చేశారు. జిల్లా సంఘం రు. 8300 వసూలుచేయ గలిగిందన్నారు.

కడపలో ప్రభుత్వ కేంద్ర ఆసుపత్రిలో క్షయరోగుల నిమిత్తం ఒక కొత్త వార్డు నిర్మాణాన్ని జిల్లా సంఘము నిర్వహించింది. 36 వేల వ్యయంతో సాగిన ఈ నిర్మాణం 9 నెలల్లో ముగిసింది. ఈ ఆసుపత్రిలో పడకల సంఖ్య 20 నుండి 23కు పెంచారు కూడా.

రాజంపేట, ప్రొద్దుటూరు ల్లో ఒక్కొక్కచోట 12 వేలు ఖర్చు చేసి 8 పడకలు ఉండే టి. బి. వార్డుల్ని నిర్మించడానికి కూడా కడపజిల్లా క్షయవ్యాధి నిర్మూలన సంఘం తలపెట్టింది. స్థానికసంస్థలు ఈ కృషికయి విరాళాలు వాగ్దానం చేశాయి.

కన్‌కాల్‌లో "సంత"కు ప్రారంభోత్సవం

పర్గి, అక్టో 14

పర్గి పంచాయతీ సమితి బ్లాకులోని కన్‌కాల్ గ్రామంలో వారం వారం జరిగే సంతకు సమితి అధ్యక్షులు శ్రీ కె. జగన్మోహన్ రెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. కన్‌కాల్‌లో సంత ప్రారంభించడానికి సర్పంచ్ శ్రీఆర్. సి.నారాయణరెడ్డి ఎక్కువశ్రద్ధవహించారు.

ఈ ఉత్సవానికి బి.డి.ఒ. శ్రీబాబూరావు, వెంకట తిర్మల్‌రావు, నారాయణరెడ్డి, తిర్మల్‌రెడ్డి, ఎస్.రాజీవారెడ్డి,వీరారెడ్డిమాధారం ఉపసర్పంచ్ శంకరప్ప హాజరైనారు.

వారం వారం జరిగే సంతకు ప్రాముఖ్యము ఉందనీ, 20 గ్రామాల ప్రజలు తమ ఉత్పత్తులు బజారుకు తీసుకవచ్చి విక్రయించుకోవడానికి అవకాశం దొరుకుతుందనీ సమితి అధ్యక్షులు అన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా అధికోత్పత్తి సాధించాలని ఆయన వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేశారు, శ్రీ కె. రామచంద్రారెడ్డి కూడా ఈ సందర్భంలో మాట్లాడారు. సర్పంచ్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెల్పారు.

.....

చిమన్‌గుంటపల్లిలో పంచాయతీ భవనం

శ్రీమతి కుముదినీ దేవిచే ప్రారంభోత్సవం

(స్వ. వి.)

వనపర్తి, అక్టోబరు 14

చిమన్‌గుంట పల్లి వనపర్తి తాలూకాలో ఉన్నది.

ఈ గ్రామములో పంచాయతీ కమిటీ అధ్యక్షులు సభ్యుల కృషి ఫలితంగా రు4780లు ఖర్చుతో పంచాయతీకార్యాలయాన్ని నిర్మించారు- ఈ భవనానికి మూడు పాళ్ళుడబ్బు అడ్డాకుల సమితి తరఫున యివ్వబడినది-నాలుగో భాగం ప్రజలు భరించారు.

మెసర్ కల్యాణ్‌సూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు నెం. 41412 (42262)

హైదరాబాద్, అక్టోబరు 14

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)		
పాలాకులుబియ్యం	58-00	62-00
గుజ్జులు	60-00	64-00
19 నెంబర్లు	54-00	58-00
దొడ్డబియ్యం	50-00	54-00
ఐసంగి	54-00	56-00
నానకరాములు	55-00	58-00
బంగారు తీగెలు		
గొట్టెబియ్యం	49-00	51-00
24 నెంబర్లు		
ఎస్.కె.కె. బియ్యం	67-00	68 00
కొత్తసాంబర్లు	65-00	76-00
పాతసాంబర్లు		
కుసుమబియ్యం		
పచ్చజొన్నలు	30-00	32 50
చట్టిజొన్నలు	30-00	37-00
తెల్లజొన్నలు	39-00	45-00
పసుపు	140-00	159-00
కందులుపెద్దవి	65-00	70-00
కందులుచిన్నవి	61-00	62-00
మినుములు	59-00	62-50
సెనగలు	49-00	51-50
పెసలు	46-00	52 50
ఉలవలు	29-00	30-00
బెల్లం	90-00	100-00
మిరపకాయలు	175-00	285-00
చింతపండు	40-00	70-00
ఉల్లిగడ్డ	20-00	29-00
యెల్లిగడ్డ	80-00	95-00
తెల్లనువ్వులు	80-00	100-00
ఆముదాలు	57-00	59-00
ధనియాలు	60-00	75-00
కుసుమలు	44-00	48-00
ఇలాపక్కుపెద్దది	90-00	105-00
ఇలాతిపక్కు సం॥18	60-00	75-00
బన్నిగోధుమలు	51-00	65-00
శర్‌బతిగో	51-00	57-00
కందిపప్పు పెద్దది	90-00	98-00
కందిపప్పు చిన్నది	83-00	88-00
సెనగపప్పు	56-00	62-00
మినుపపప్పు	85-00	88-00
పెసరపప్పు	60-00	68-00
పల్కు నూనె 10కిలో	17-75	
కల్నిపిండి	25-25	25-50
పత్తిగింజలు		

రేపాలలో "అగ్గిగుండెలు" ప్రదర్శన

రేపాల, అక్టో 14

నల్‌గొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా రేపాల గ్రామంలో ఇటీవల స్థానిక గ్రామ వెలుగు నాట్య మండలి వారు శ్రీ చిల్లర భావనారాయణ రావుగారి "అగ్గిగుండెలు" అను నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీ కె. నరసింహాచార్యులు ఈ నాటకానికి సంగీతాన్ని నిర్వహించారు. (ఎ. వి.)

శ్రీమతి రాణి కుముదినీదేవి ఎం. ఎల్. ఎ- ఈ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షతన సభజరిగినది.

శ్రీరామూర్తి బి.డి.ఓ- కృతజ్ఞతలు తెలిపారు.

అల్పాహారవిందుతో సమావేశము ముగిసినది.

6 వ సంయుక్త వారం

ప్రారంభం తప్పక చూడండి అయిలేముగింపును గుప్తపరచండి

రవీంద్రర్క్రియేషన్స్ వారి

లక్షాధికారి

తా: యన్. టి. రామారావు, కృష్ణకుమారి, గిరిజ, రేలంగి, గుమ్మడి.

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-30.

—వాణి విడుదల

8 వ సంయుక్త వారం

రావల్ ఫిలిమ్స్:

దిల్ హితోహై

* రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, ఆగ.

దర్శకత్వం: పి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

జమ్‌ఖుద్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

పిక్చర్ ప్యాలెస్- నిజామాబాద్ -శ్రీ సిసి కార్పొరేషన్ విడుదల.

9వ సంయుక్త వారం!

హైదరాబాద్ నగరంలో మీరుచూచియున్న మరియు చూడబోయే ఏచిత్రమైన విశదల సందర్భమున ఇతకు పూర్వముగాని, ఇకముందుగాని ఇంతటి చిత్రోత్సవం జరుగదు, జరుగబోదు.

మొట్టమొదటి అవకాశాన్ని వినియోగించుకొని 18 తేదీ నుండి చూపించబడు ప్రత్యేక కార్యక్రమంతో

సుభాష్‌దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, సైరాబాను, లలితాపావర్, ప్రాణ్.

దర్శకత్వం: మన్ మోహన్ దేశాయ్

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—రమేశ్ ఫిలిమ్స్ విడుదల

ప్రత్యేకంగా

ప్రతిరోజు రెండు ఆటలు:

ఆటలు: 10-30, 2-00

విజయాస్:

మాయా బజార్

తెలుగు

రాహత్ మహల్

ముషీరాబాద్, హైదరాబాద్.

డ్రీమర్స్ ఆర్ట్స్ పిక్చర్సు

పునర్జన్మ

నిర్మాత: వి. సుబ్రహ్మణ్యం దర్శకుడు: కృష్ణగాత్మ

దీపక్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

4వ సంయుక్త వారం!

తెలుగునాట జీవితాలకు అనుగుణంగా నన్నిహితంగాఉండే ఉత్తమ కుటుంబ చిత్రంలోఅభిమానతారాగణాన్నంతా చూడగల అసాధారణ అవకాశం.

గోకుల్ ప్రొడక్షన్స్:

శ్రీ తిరుపతమ్మ కథ

నిర్మాత: డి. కృష్ణమూర్తి దర్శకత్వం: బి.ఎస్.నారాయణ

తా: ఎన్. టి. రామారావు. కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన, హేమలత, సూర్యకాంతం, రమణారెడ్డి.

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

2వ వారం! శ్రీరామ-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

4 వ వారము

సదాశివ్ చిత్రాస్:

బేగానా

నిర్మాత, దర్శకుడు: సదాశివ్ జె. రావు కవి

సంగీతం: సవన్‌జగ్‌మోహన్

* ధర్మేంద్ర, సుప్రియ, బాబులు, సైలేష్‌కుమార్, ఆగ.

రాయల్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

— శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

16 వ వారం!

ప్రభాత్ అజంతా

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30 | 6-00, 9-30.

జైత్ర రథాన్ని కదలించండి

రక్షణ బలాల నిజమైన బలం వాటికి యిచ్చిన శిక్షణ మీదా, వాటివద్దగల ఆయుధాలమీదా ఆధారపడి వుంటుంది. మన దేశంవంటి విశాల భూఖండానికి ఆధునిక పరికరాలతో కూడిన అపార సేనా వాహిని ఎంతయినా అవసరం.

ఎక్కువ కాలంపాటు యీ సేనా వాహినిని పరిపోషించాలంటే దేశంలో చక్కటి పారిశ్రామిక విధానం, సరిపడ్డమేరకు వ్యవసాయోత్పత్తి, ఉన్నత స్థాయిలో సాంకేతిక శిక్షణ వుండాలి.

సమర రంగంలో శిరస్త్రాణాన్ని ధరించిన సైనికుడివలెనే క్షేత్రంలోని కృషీవలుడూ, కర్మాగారంలోని శ్రామికుడూ, వర్క్‌షాపులోని సాంకేతిక పనివాడూ - అంతా యీనాటి ఆధునిక సంగ్రామ రంగంలో సైనికులే.

★

జైత్ర రథాన్ని కదలించడంలో మనమంతా చేయూతనిద్దాం.

రెండవపేజి తరువాయి)

75 79 81 82 89 93 94 96
97 98 1100 2 3 4 5 6 7
8 9 11 12 13 14 15 17
19 22 24 25 28 30 32 35
36 37 44 46 47 48 50 51
52 53 54 55 60 61 63 64
72 82 83 87 88 91 92 93 94
97 98 99 1207 15 17 21
24 27 28 29 30 33 35 36
43 45 46 47 50 51 62 63
65 66 68 69 71 72 74 75
77 78 81 82 84 85 86 87
97 98 1300 02 3 9 10
15 17 21 22 23 24 25 31
32 33 39 41 45 49 50 52
53 59 60 61 62 63 64 66
69 72 74 78 86 87 88 89
93 95 96 99 1400 01

5 8 10 11 12 13 14 16
23 26 28 29 31 35 43 44
54 55 60 65 67 71 72 73
74 76 77 79 82 84 87 88
89 93 99 1500 01 2 4
5 6 8 13 15 16 59 60 67
68 70 71 74 75 77 78 80
81 82 83 84 85 86 87 89
91 92 94 96 97 98 1600
01 2 3 6 10 11 12 14
15 17 18 24 29 30 31 32
33 34 35 37 40 56 58 60
65 68 69 76 78 79 81 82
84 85 86 87 88 89 90 97
98 99 1700 02 3 4 13
14 19 20 22 24 25 30 33
34 42 45 46 50 51 52 54
55 58 62 64 65 66 68 69
70 72 74 75 77 78 79 91
92 93 97 98 1804 5 8 9

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు

మార్పుచేయబడిన టెండర్ నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం,
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, హైదరాబాద్-దక్కన్.

హైదరాబాద్ లాలాపేటలో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మాణానికి పబ్లిక్ వర్క్సుశాఖ మరియు ప్రముఖ కంపెనీలలో రిజిస్టరయిన కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

కంట్రాక్టు మొత్తం	రు. 3,99,245-00
డిపాజిట్ పైకం	రు. 9,981-00
టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు	రు. 25-50
కంట్రాక్టు స్వరూపం	లమ్ సమ్
పూర్తి చేయవలసిన గడువు	12 నెలలు
టెండర్లు అంగీకరించిన తేది	5-11-63 (సా॥ 3-0 గం॥ వరకు)
టెండర్లు అమ్మబడు తేది:	21-10-63 నుండి 29-10-63
టెండర్ల కొఱకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరి తేది	29-10-63

గమనిక :- ఇతర వివరములను ఆఫీసు నుండి పని వేళలలో పొందవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు,
హైదరాబాద్.

సి. పి. సి. 66 నిబంధన 21 వ ఉత్తరువు ననుసరించి

అమ్మకం ఏర్పాటుకొరకు తేదీ నిర్ణయమునకై ప్రకటన

కొల్లాపూర్ మున్సిఫ్ కోర్టులో

కొల్లాపూర్ మున్సిఫ్ శ్రీ ముస్తాన్‌సిర్ అలీ, బి. ఎ. ఎల్. ఎల్. బి. సమక్షంలో

ఇ. పి. నెం. 15 ఆఫ్ 1963

వాలా కాంతమ్మ ....వెర్సెస్.... ఉడతల సూరమ్మ
డిక్రీ హోల్డర్ జడ్జిమెంట్ బాకీదారు

విషయం: డిక్రీ నిర్వహణ

ఉడతల సూరమ్మ భర్త నర్సింలు, వయస్సు 28 సం॥ వృత్తి గృహనిర్వహణ, నివాసం: ఎన్‌మన్‌బట్ల గ్రామం కొల్లాపూర్ తాలూకా.

కొల్లాపూర్ తాలూకా యెన్‌మన్‌బట్ల గ్రామములో నీకు గల నెం. 1-91 ఇంటిని అమ్ముటకు పైన పేర్కొనబడిన ఇ. పి. పేరులో గల వాలా కాంతమ్మ డిక్రీహోల్డర్ దరఖాస్తుపెట్టియున్నది. అమ్మకపు ప్రకటన నిబంధనల ఏర్పాటుకు 28-10-1963 తేదీ నిర్ణయించబడినదని ఇందుమూలమున మీకు తెలియజేయనైనది.

నా సంతకము మరియు ఈ కోర్టు ముద్రతో 12-9-1963 న జారీ చేయబడినది.

కోర్టు అనుమతిన
(వి. రాఘవరావు)
క్లిడర్, కొల్లాపూర్

20-10-63 ఆదివారం ఉ॥ 10-0 గం॥

దివాన్‌దేవిడి వద్ద వేలం అమ్మకం

జడ్‌చర్ల ఆయిల్ మిల్ యొక్క లంకన్‌షైర్ బాయిలర్ (ఇంగ్లీష్) 20" × 6" మరియు దాని అసెసరీస్ ఖాస్‌మహాల్ యొక్క విప్పబడిన నిర్మాణపు వస్తువులు నాంపల్లి స్టేషన్‌రోడ్‌లో గల రెండంతస్తుల భవనం పెద్ద మొత్తంలో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు హై క్లాస్ రంగూన్ తలుపులు, కిటికీలు వందలాది కరుగేటెడ్ జి.కె. షీట్లు 10 అడ్ 8 అడుగులు, 8 అడుగుల ఆస్‌బెస్టాస్ షీట్స్ 5 పెద్ద ఐరన్ కమ్ములు 32" × 15" × 7" పైజులి, గర్డర్లు అనేక రకముల నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, బ్రాకెట్, డ్యూరిలు అలంకరణ వస్తువులు పైకిళ్ళు గృహాలంకరణ సామగ్రి.

19-10-63 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్

ఫోన్: 44111.

కావలెను

రీజినల్ యింజనీరింగ్ కాలేజిలో పని చేయుటకు అనుభవముగల వంటచేయువారు కావలయును. వేతనం గ్రేడు:- రూ. 60-3-78-4-90-5-100 మరియు ఉచిత భోజనం యివ్వబడును.

అనుభవముగల వారికి రూ. 86/- వరకు అధిక ప్రారంభ వేతనము యివ్వబడును.

దరఖాస్తులు అన్ని వివరములతో ప్రిన్సిపాల్ మరియు వార్డెన్, రీజినల్ యింజనీరింగ్ కాలేజి హాస్టల్, కాజీపేటపోస్టు, వరంగల్‌కు 25-10-63 లోగా చేరునట్లు పంపవలయును.

Edited-Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad, A. P.

ఆగ్నేయాసియా దేశాలపట్ల చైనా తప్పు అంచనాలు

నిజాయతీని, సదుద్దేశాన్ని నిరూపించుకొమ్మని పెకింగ్‌కు రష్యా సలహా

న్యూఢిల్లీ, అక్టోబరు 14

"చైనా-ఇండియా వివాదంలో మధ్యవర్తిత్వం వహించడానికి కృషిచేసిన కొలంబో రాజ్యాలకు చైనాతోగల సంబంధాలను చెదరగొట్టడానికి రష్యా కుటిలయత్నం చేసింది" సదుద్దేశ్యంతో రష్యాచేసిన సూచనకు పెకింగ్ పైవిధంగా రష్యాను దూషించింది.

పెకింగు యింతగా తప్పు పట్టించుకువి ఆవేశపడడానికి, రష్యాచేసిన సూచన పాటించితీరాలన్న నిర్బంధ ఏమీలేదు. హిమాలయ సరిహద్దులలో ప్రశాంత పరిస్థితులు నెలకొనడానికి అడ్డు తగులుతున్న దెవరో సకల ప్రపంచం వేలుపెట్టి చూపినా చైనా మాత్రం ఖాతరుచేయడంలేదు. చైనా, ఇండియా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి ఆసియా, ఆఫ్రికాలకు చెందిన ఆరు అలీన రాజ్యాలుచేసిన ప్రతిపాదనలను చైనా అంగీకరించినందునే ఆ కృషి ఫలించలేదు.

ఆరు రాజ్యాల ప్రతిపాదనలను భారతదేశం లోగడే ఆమోదించినందున, పెకింగు కూడా వాటిని వెంటనే ఆమోదించి వివాద పరిష్కారానికి సంప్రతింపులు త్వరలో ప్రారంభం కావడానికి మార్గం సుగమం చేయాలని రష్యా పెకింగుకు సూచించింది. ఆ ప్రతిపాదనలను ఆమోదించడానికి చైనా సమ్మతించకపోవడంవల్ల ఆగ్నేయాసియాలో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తున్నదనికూడా సోవియట్ రష్యా తన ప్రకటనలో స్పష్టపరిచింది.

రష్యా యిచ్చిన సలహాను ఆధిక్షేపిస్తూ చైనా చేసిన పదప్రయోగాన్ని బట్టి ఆ సలహా పెకింగుకు ఎంతటిచేదు మాత్రగా తయారైందో స్పష్టపడుతున్నది. అంతేకాదు. చైనా దురాగ్రహానికి తెరవెనకగాథ కొంత లేకపోలేదు. ఆ ప్రాంతంలోని దేశాలపట్ల చైనాకుగల దురుద్దేశ్యాలను రష్యా బయటపెట్టింది.

మావో, ఆయన సహచరులు గద్దె ఎక్కిన తర్వాత ఆగ్నేయాసియా నాయకత్వాన్ని చేజిక్కించుకోడం తేలిక పని అనుకున్నారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం పశ్చిమ రాజ్యాల సామ్రాజ్యవాదంపై గట్టి దెబ్బతీసింది. జపాను లొంగిపోయింది. అనేకయితర దేశాలు స్వతంత్రం కావడానికి కిందా మీదాపడ్డాయి. అనేక శతాబ్దాల విదేశ పరిపాలన ఫలితంగా, ఆ ప్రాంతంలో దుర్భర దారిద్ర్యం తాండవించింది. ఆయా దేశాలలో జాతీయ ప్రభుత్వాలు ఏర్పడడంవల్ల ఆ ప్రాంతపు ప్రజలలో కొత్త ఆశలు చిగురించాయి.

ఆ ప్రాంతంపై పెత్తనం నిస్సందేహంగా తనదేనని పెకింగు గాఢ నమ్మకంతో వుండడంవల్ల ఆ ప్రాంతపు నాయకత్వపు హక్కుతనదేనని, అడిగినంత మాత్రాన కట్టబెడతారనీ చైనా ఆశించింది.

కొరియా యుద్ధం, ఇండో-చైనాలో జోక్యం, ఆగ్నేయాసియా ప్రాంతంలో ఆధిపత్యం వహించడానికి చైనా కన్నరిచే పోకడలకు సూచనలు.

ఆసియా ఖండం యావత్తూ తన పెరటిదొడ్డి అని చైనా భావించింది. చైనా దృష్టిలో ఆసియాఖండం అనేక ఉపగ్రహ రాజ్యాలతో కూడివున్నదనీ, తాను కేంద్రస్థానంలో వున్నదనీ చైనా అభిప్రాయ పడింది.

కొత్త మార్క్సిస్టు రాజ్యంగా అవతరించడం సంగతి అలావుంచి, తన సాంస్కృతిక ఔన్నత్యంద్వారా అట్టి ఆధిపత్యం సంక్రమించక తప్పదని చైనా గాఢ విశ్వాసం. పెకింగువాణి ఆసియా ప్రజలవాణి అని చైనా ఊహించుకున్నది. కమ్యూనిస్టు చైనాను అగ్రరాజ్యంగా అందరూ గుర్తించాలని పెకింగు తాపత్రయపడింది.

ఆ ప్రాంతంపై ఆధిపత్యం చైనా తనకు తాను కట్టబెట్టుకుని 1959 ప్రాంతంలో భారీఎత్తున ఆదేశాలు యిస్తూవుండేది. ఆసియాదేశాల వ్యవహారాల పశ్చిమ రాజ్యాల జోక్యాన్ని చైనా సహించలేదు. ఆ ప్రాంతంలోని విదేశ సైనిక స్థావరాలన్నింటినీ రద్దుచేయాలని పెకింగు పట్టుపట్టింది. జపాన్ పునరాయుధీకరణను పెకింగు వ్యతిరేకించింది. ఆ ప్రాంతంలో తన ఆశయాలను సఫలం చేసుకోడానికి సైనిక పత్తిడి, రాజకీయ చర్య, రాజకీయ దౌత్యం, మానసిక పత్తిడి, ఆర్థిక రంగంలో పోటి. విద్రోహ చర్యలు మొదలైనవాటిని అవసరమొచ్చినప్పుడల్లా ప్రయోగించడానికి చైనా వెనుదీయలేదు.

ఫిలిప్పీన్స్, దక్షిణ వియత్నాం, థాయ్‌లాండు, మలయాలలో పెకింగు దౌత్య విధానాలు పనిచేయలేదు వాటిలో మూడు దేశాలు పెకింగు ప్రభుత్వాన్ని గుర్తించనేలేదు. పాకిస్తాన్ సైతం కమ్యూనిస్టు దేశాల వ్యతిరేక కూటములలో పూర్తి సభ్యత్వం కలిగివుండి, సీటో రాజ్యకూటమిలో చేరింది. అయితే పాకిస్తాన్ విదేశాంగ విధానంయొక్క ప్రధాన లక్ష్యం భారతదేశంపట్ల విరోధభావం కలిగివుండడం, భారతదేశంపై పెకింగు పెకింగు వచ్చి దురాక్రమణ ప్రారంభించి, చైనా-ఇండియా సరిహద్దు వివాదం చెలరేగడంతో, పెకింగు వ్యతిరేకకూటములలో సభ్యత్వము కలిగివుండికూడా పెకింగెతో చేతులు కలపడానికి పాకిస్తాన్ ముందుకు వచ్చింది.

ఆగ్నేయాసియాలోని యితరదేశాలైన బర్మా, కంబోడియా, సింహళం, భాగతదేశం, ఇండోనీసియా, లావోస్ నేపాల్‌లు తమ స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకోటానికి వేరుమార్గం అవలంబించాయి. అలీన విధానం, ప్రశాంత సహజీవన మన్న జాటసిద్ధాంతాలను గౌరవించే ఈ దేశాలు ప్రచ్ఛన్నయుద్ధంలోనూ, అగ్రరాజ్యకూటాలలోనూ తలదూర్చకుండా వుంటే చిన్న దేశాలు తమ హక్కులను రక్షించుకుటూ ఆ అగ్రరాజ్యాలు తమను కబళించకుండా కాపాడుకోడానికి అవసరమైన అంతర్జాతీయ వాతావరణాన్ని సృష్టించవచ్చని భావించాయి. శాంతిసాధనే వాటి ప్రధానలక్ష్యం. శాయశక్తులా లక్ష్యసాధనను ప్రయత్నించాలన్న స్థిరసంకల్పంతోనే ఈ దేశాలు వున్నాయి. ఐక్యరాజ్యసమితి అధికారము విస్తరించడంతో పరాయి దురాక్రమణలనుంచి ప్రపంచసంస్థ రక్షించగలదన్న విశ్వాసం చిన్నరాజ్యాలలో పెరిగింది.

పెకింగు దృష్టిపడిన అలీన రాజ్యాలు

పై నిషయాలనుబట్టి స్పష్టపడినదేమంటే ఆ రాజ్యాలపైనే పెకింగు మొదటినుంచీ తన రాజకీయదృష్టిని సారించింది. ఈ దేశాలు అన్నిటికంటె ముందుగా పెకింగు ప్రభుత్వాన్ని పరిగణించడం, ఐక్యరాజ్యసమితిలో పెకింగు సభ్యత్వంకోసం ఈ దేశాలు గట్టిగా వాదించడం, పెకింగులతో స్నేహసంబంధాలు ఏర్పరుచుకోడానికి తొందరపడడంవల్ల ఆయా దేశాలతో స్నేహముగా వ్యవహరించడానికితోడు ఈ తటస్థదేశాలు వేటికి వాటికికింద మీదా పడుతున్న వేగాని, కలిసికట్టుగా వున్నవి కావనీ, వాటిని తేలికగా లోబరుచుకోవచ్చుననీ చైనా అంచనావేసింది.

ప్రథమ దశ

పిడిపావానికి పెకింగు పెట్టిందిపేరు. ఆగ్నేయాసియా దేశాల జాతీయ నాయకులందరూ కమ్యూనిస్టులుకాని వారు సామ్రాజ్యవాదుల తొత్తులని పెకింగు అభిప్రాయం. "నెహ్రూలూ, జిప్నాలూ, సైబలు లోంగాములూ, క్విరినోలూ, సింగ్యన్‌రీలూ; తక్కిన బూర్జువానాయకులూ అభివృద్ధి నిరోధులేనని పెకింగు రేడియో 1949 లోనే ప్రసారం చేసింది.

ఈ దేశాలు అనుసరిస్తున్న అలీన విధానాన్ని దుయ్యబడుతూ "మీరు ఏవో ఒకవైపుకు మ్రొగ్గాలి. మీరు కమ్యూనిస్టులవైపు లేకుంటే, వారికి వ్యతిరేకవర్గంలో వుండాలి" అని పెకింగు హెచ్చరించింది. ఈ విధానాని కనుగుణ్యంగా పెకింగు 1948-1951 సంవత్సరాలమధ్య ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలను ద్వేషిస్తూ, ఆ ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయవలసిందని స్థానిక అసంతృప్తవర్గాలను ప్రోత్సహించింది.

ద్వితీయ దశ

కాని, పెకింగు విధానం అతరువాత హఠాత్తుగా మారిపోయింది. ఆగ్నేయాసియాలోని మిత్రరాజ్యాలలో గల సంబంధాలను పదేపదే ఉల్లేఖిస్తూ, ఆ సంబంధాలు మరింత పటిష్టంకావాలని కోరికలు వెలిబుచ్చుతూ వచ్చింది. అంతవరకూ ఆ దేశాలలోని స్థానిక తిరుగుబాటుదార్లకు మద్దతును ఆపుచేసింది. ఈ విధానం 1951 నుంచి 1957 వరకూ కొనసాగింది. ఈ విధానంమాత్రం యిది. మీరు సామ్రాజ్యలాదుల అదుపుజేత సరిత కాలా, మీకు మాలో వున్నట్లే," ఇదే వంచనఘట్టం.

ఆ కాలంలోనే ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను ప్రశంసిస్తూ పెకింగ్ పీపుల్స్ డెయిలీ సంపాదకీయాలు వ్రాసింది. శ్రీ నెహ్రూ చైనాకు మంచి మిత్రుడనీ, సామ్రాజ్యవాద విధానాలను వ్యతిరేకించే గొప్ప ప్రపంచ నాయకుడనీ వ్రాసింది. ఆగ్నేయాసియా దేశాలతో దౌత్య సంబంధాలను పెకింగుపటిష్టం చేసుకుంది. వర్తమాన దేశాలకు ఉదారమైన ఆర్థిక సహాయం ప్రకటించింది. పంచశీల సూత్రాలను ప్రచారం చేస్తూ చౌఎన్‌లై ఆగ్నేయాసియా దేశాలయాత్ర చేసివచ్చారు.

తృతీయ ఘట్టం

1957వ సంవత్సరానంతరం పెకింగ్ విధానం మరో మలుపు తిరిగింది. అలీన విధానాన్ని, శాంతియుత సహజీవన సిద్ధాంతాన్నీ పెకింగు మళ్ళీ దుయ్యబట్టడంమొదలుపెట్టింది. పంచశీలకూ, బాండుంగు సూత్రావళిని గాలికి వదిలిపెట్టింది. ఆగ్నేయాసియా దేశాల జాతీయ ప్రభుత్వాలను తిరిగిదూషిస్తూ వచ్చింది ఆదేశాలలోని విప్లవ వర్గాలకు తిరిప్రత్యక్షసహాయంచేయపూనుకుంది. అలీన రాజ్యాలపట్ల పెకింగు అంతవరకూ అవలంబించిన వైఖరి "ఎత్తుగడ" మాత్రమే అని పెకింగు వివరించింది.

భారతదేశంపై దాడి

తటస్థ దేశాలపట్ల పెకింగు విధానంలో వచ్చిన మార్పు ఫలితాలివి: 1959లో బర్మా, నేపాలు సరిహద్దులలో పెకింగు దురాక్రమణకు పూనుకుంది. ఇండోనీషియాలోని చైనీయులకు ఆ దేశంలోనే స్థిరనివాసం కల్పించడంలో ఇండోనీషియా ప్రభుత్వంతో గొడవలు పెంచుకుంది. సైనిక సంధులలో జేరినందుకు పాకిస్తానును తూర్పారబట్టింది. లావోస్‌లో శాంతి, భద్రతల బాధ్యత తనదే అని 1960 డిసెంబరు 28వ తేదీన పెకింగు ప్రకటించింది. పెకింగు పత్రికలూ, రేడియో భారత వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించాయి. నెహ్రూను దూషించడం తారాస్థాయినందుకుంది.

1962 సెప్టెంబరు' అక్టోబరు నెలలలో భారత భూభాగంపై దురుద్దేశముతో దురాక్రమణ జరిపింది. ఈ దాడితో అలీన దేశాలన్నీ భయపడి తన పరపను చేరతాయనుకున్న చైనా ఊహలు అపోహలు అయ్యాయి. అంతేకాదు, ఆత్తు బెడిసికొట్టింది. అలీన దేశాలన్నీ చైనా నిజస్వరూపాన్ని చూడగలిగాయి. భారత చైనా సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ఉభయదేశాల మధ్య సంప్రదింపులు కొనసాగడానికిగల అవకాశాలను పరిశీలి చేదుకు ఆరు అలీన దేశాలు సింహళ ప్రధాన మంత్రిఆహ్వానంపై కొలంబోలో సమావేశమయ్యాయి.

ఈ వివాదాన్ని శాంతియుతగానే పరిష్కరించుకోవాలన్న భారత విధానానికనుగుణ్యంగా, భారతదేశము కొలంబో సమావేశం ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించిది. కాని, పెకింగ్ సందిగ్ధావస్థలోపడింది. వాటిని పూర్తిగా ఆమోదించకపోగా, ఇండియాపై మళ్ళీ దాడిచేసేందుకు కాలు దువ్వుతోంది.

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించి, అలీన రాజ్యాలకు తన నిజాయితీనీ, సదుద్దేశాలనూ నిరూపించుకోవలసిందని సోవియట్ ప్రభుత్వం పెకింగ్‌కు సలహా యిచ్చింది. పెకింగ్ ఆ సలహాను పాటించడానికి బదులు సోవియట్ రష్యానే దుమ్మెత్తిపోస్తోంది.

(యస్. రామన్)

పిల్లల లోపములను సరిదిద్దే పద్ధతులు

ఆ పిల్లవాడి వయస్సు తొమ్మిది సంవత్సరాలు. తెలివి గలవాడే. కానీ తమ ఇంటి పేరు చెప్పలేడు మరి. ఈ బాలిక వయస్సు ఆరు సంవత్సరాలు. పాఠశాలలో పెదిమవిప్పదు. ఎందుకనీ? ఇట్లా జరగడానికి కారణాలేమిటి?

ఇంగ్లండ్‌లోని మహానగరములలో రెండవదైన బర్మింగ్‌హామ్-ఎడ్గుబాస్టన్ తోటలో ప్రశాంత గృహంలో ఇట్టి ప్రశ్నలలో కొన్నింటికిజవాబులు కనిపెట్టే యత్నం జరుగుతున్నది.

బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం తాలూకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో భాగమైన శిశు పరిశీలన విభాగం ప్రధాన కార్యాలయం పని చేస్తున్నది ఈ భవనంలో.

విద్యావిషయక మనస్తత్వ శాస్త్రం అభ్యసించేందుకు పలుదేశముల అభ్యర్థులు వస్తారు ఆ కేంద్రమునకు. మనస్తత్వ శాస్త్రంలో శిక్షణపొంది సాంఘికంగానూ, మానసికంగానూ లోపములున్న బిడ్డలు సుఖంగా జీవించే అవకాశములను యెక్కువచేస్తారు ఈఅభ్యర్థులు

బధిరులూ, అంధులూ, మానసిక లోపములూ, అవయవములలో లోపములూగల బిడ్డలు చాలా సంవత్సరాలుగా సమాజం నుంచి సహాయ సానుభూతులను పొందుతున్నారు.

కానీశరీరావయవములన్నీ ఆరోగ్యముగాఉండి "ఘటనా" అని నిర్దేశించదీలులేని లోపంగల పిల్లల సమస్యకు గత దశాబ్దంగామాత్రమే ప్రాముఖ్యం వచ్చినది. ఉదాహరణకు రాబర్టుసంగతే తీసుకుందాము. జ్యోతిశ్శాస్త్రంవంటి పరిజ్ఞానం 11 సంవత్సరాల ఈ బాలుడికిచాలా ఉండవచ్చుమరి పుస్తకం తెరవడే? పాఠశాలలో మొద్దువలే కూర్చుంటే జేన్‌ను గురించి ఏమిఅనుకోవాలి?.

ఇట్టి బిడ్డలను గురించి ప్రత్యేకం శ్రద్ధవహించే తీరిక మామూలు ఉపాధ్యాయులకు ఉండదు. సుదీర్ఘమైన పరిశీలనచేసే వ్యవధి ఆస్పత్రి ఉద్యోగులకూ ఉండదు. కానీ ఎడ్గుబాస్టన్‌లోని విద్యార్థులు మనస్తత్వశాస్త్రములో ఆనర్స్ డిగ్రీ కలవారు పాఠాలను బోధించే అనుభవం కొంతఉన్నదివారికి. ఇట్టిబిడ్డలను కొన్నిగంటల తరపడి పరిశీలనచేయగలరు ఈ విద్యార్థులు.

పరిశీలనకోసం బిడ్డలను ఈ శాఖకు పంపువారు డాక్టర్లు-పాఠశాలల అధికారులూ, తల్లిదండ్రులూ కూడా పంపుతారు బిడ్డలను. పిల్లలలో కనిపించే యీవిపరీతమునకు ఇబ్బు కారణం అవుతుంది చాలా సందర్భములలో కనుకనే బిడ్డల పరిశీలనగురించి విద్యార్థులు శ్రద్ధవహించుతుండగా పిల్లల తల్లిదండ్రులకో ముచ్చటించువాడు ఒక అధికారి.

ఆటలతీరు పరిశీలన:- ప్రతిరోజూ పిల్లలు ఒకబోట పాఠాలు నేర్చుకోవాలి. పెద్ద తోటఉన్నది. అందు బిడ్డలు ఆనందంగా ఉండాలనీ వారికి తెలియకుండానే వారి ఆటలతీరును పరిశీలన చేస్తారు. పక్కపొలంలోని రెండు గుర్రములనుచూచి బిడ్డలు ఏ విధంగా మసులుకున్నదీకూడా వ్రాసుకుంటారు.

ఆటలలో గడుల బిడ్డలలో ఎక్కువమంది హాయిగా మసులుకుంటారు. అక్కడే చిన్న థియేటరు ఉంటుంది. వంట చేసుకుతినేందుకు స్టవ్ ఉంటుంది. తినుబండారములనూ, కోకో బిడ్డలే తయారుచేసుకుంటారు. నిర్మాణములకు ఉపయోగపడే పరికరములూ, ఇసుక నీళ్ళూకూడా ఉంటవి అక్కడే.

దామరకుంటలో దారుణ పరిస్థితి

దామరకుంట, అక్టో 14

దామరకుంట అదిరెడ్డి జనసంఘ అధ్యక్షులు శ్రీ ఏ.పి. రెడ్డి ఈక్రింది విధంగా తెలుపుతున్నారు:

దామరకుంట గ్రామం గోదావరినది మరియు మానేరునది సంగమతీరమందు వున్నది. వర్షాకాలంలో అధిక వర్షాల వలన ఈ రెండు నదులు పొంగి ఈ గ్రామంచుట్టు ముట్టడించడం దాని వలన పైరులు మునిగి పూర్తిగా తుడిచి పెట్టుకపోవడం పరిపాటి అయినది. కడెంప్రాజెక్టు తెగిన సమయములో మరియు గతసంవత్సరము సెప్టెంబరు 1962 లో ఈ నదులు ఉప్పొంగి పూర్తిగా పైరులు తుడిచి పెట్టుకపోవడమే కాకుండ కొన్ని ఇండ్లుకూడా కూలిపోవడము సంభవించినది.

ఈ విధముగా ప్రతిసంవత్సరము దామరకుంట మరియు గుండ్రాతిపెల్లి అన్నారము గ్రామాలు ఈ వరద దెబ్బలవలన అపారనష్టములకు గురి అవుతున్నవి. ఈ వరద బాధితులకు తక్షణ మరియు శాశ్వతరక్షణ సహాయ కార్యక్రమాలగురించి ఈక్రిది సూచనలతో ఒక మెమోరాండం 19-10-62 రోజున జిల్లాకలెక్టరుకు సమర్పించనైనది. కాని ఒకసంవత్సరము గడచిపోవడమేకాక మళ్ళీ ఈ సంవత్సరము కూడ చిన్న పాటి వరదలుకూడ వచ్చినా ఇతవరకు సహాయ కార్యక్రమము చేపట్టకపోవడము మరీ శోచనీయముగా ఉన్నది. ఇది ఇట్లుండగా సహాయానికిబదులు ఈ పీడిత ప్రజల నుండి రావల్సిన ప్రభుత్వ పాతబకాయల వసూళ్ళగురించి స్థానిక అధికార్లు ఆస్తులను జప్తుచేసి నిర్బంధంగా వసూళ్ళు చేయడంతో ప్రజలలో అలజడి బయలుదేరినది. కావున ప్రభుత్వం ఈ వరద బాధితుల మీద అక్కడి పాతబకాయిల వసూళ్ళు ఆపుచేసి ఈక్రింది సహాయ కార్యక్రమములు చేపట్టగలందులకు కోరనైనది.

శాశ్వతరక్షణ గురించి వరద నిరోధక కార్యక్రమాలు చేపట్టడం లేదా సమీపములోనే వున్న కరీంనగర్ పెల్లిపాడకు ఈ ప్రజలను బదిలీ చేసి అక్కడ నేద్యం గురించి అదనపు భూమి కేటాయించడము వరదతో ఇక్కడి పైరులు దెబ్బతిన్న సమయములో ఈ అదనపు భూమి సేద్యము వలన జీవనోపాధికలుగును.

దీర్ఘకాల చెల్లింపు పద్ధతిపైన ప్రత్యేక తకావి అప్పులు పెద్దమొత్తములో మంజూరిఇవ్వటం, ప్రభుత్వపు పాత బకాయిలను మాఫీ చేయడము లేక కనీసము 10 సం॥ల వాయిదాలపైన చెల్లించే అవకాశము కల్పించాలి

3 రోజులు మాత్రమే!

29 వ వారం!

బసంత్

ప్రతిరోజు 2-00, 6-00, 9-45

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:



29వవారం: రాజరాజేశ్వరి-వరంగల్
2వ వారం: నాగేశ్వర్-కొత్తగూడెం
మరియు భారత్-కరీంనగర్

— భక్తియా విడుదల.

నేటి రాత్రి

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్:

ఇల్లరికం (తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, రేలంగి.

అంజలి

సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-15, 9-30

—నవయుగ

18-10-63 ఉదయం

11 గంటలకు ప్రారంభం

రాజ్యంపిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి.ఎ. తదుపరిమార్పు

బసంత్ అంజలి శ్రీరామా

హైద్రాబాదు సికింద్రాబాదు వరంగల్

రేపటి నుండి అడ్వాన్సు బుకింగ్ ప్రారంభం

బసంత్ : ఉదయం 10 గం॥ నుండి 12 గం. వరకు మరియు ఆటల సమయాలలోను.

అంజలి : ఆటల సమయాలలో మాత్రం కలదు.

—నవయుగ